
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

www.corporatecommerce.in
CA. China Masthan T
✆ 94188 66666



సంపుటి : 24 | సంచిక : 90 | ది.5-6-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల 'బంగారు కుటుంబాలు' దత్తత

- మరింత వేగవంతంగా 'మార్గదర్శి' నమోదు ప్రక్రియ
- అధికారులకు లక్ష్యం నిర్దేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాజధాని భూసేకరణ పీ4కు కేస్ స్టడీగా పేర్కొన్న సీఎం
- ఇప్పటివరకు 70 వేల కుటుంబాలకు పీ4 సాయం



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** జీరో పావర్టీ పీ4 లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఆగస్ట్ 15 నాటికి రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన మార్గదర్శి రిజిస్ట్రేషన్, దత్తత ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. నాడు ఆర్థిక సంస్కరణల తర్వాత చేపట్టిన పీపీపీ విధానానికి కొనసాగింపుగానే నేడు పీ4 విధానం తీసుకువచ్చామని అన్నారు. బుధవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో జీరో పావర్టీ పీ4పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... స్మార్ట్ ఏపీ ఫౌండేషన్‌ను స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌గా మార్చాలని నిర్దేశించారు. అమరావతి పీ4కి కేస్ స్టడీగా నిలుస్తుందని, రాజధాని నిర్మాణంలో 29 వేల మంది రైతులను భాగస్వాములు చేయడం ద్వారా వారికి సంపద సృష్టి జరిగేలా చేశామని చెప్పారు. ఇదే స్ఫూర్తితో ప్రతి బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకుని వారి ఉన్నతికి కృషి చేసేలా చూడాలన్నారు. ప్రతి 10 రోజులకు ఒకసారి పీ4 పురోగతిని సమీక్షిస్తానని ముఖ్యమంత్రి అన్నారు. మరోవైపు అధికారులు రూపొందించిన పీ4 లోగో డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు.

**పీ4కు భాగస్వాముల సహకారం :** పీ4 కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించేందుకు మిలాప్, ప్రాజెక్ట్ డీప్, రంగ్ దే, భార్గో వంటి సంస్థలు భాగస్వాములుగా సహకారం అందించేందుకు ముందుకువచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో 19,15,771 బంగారు కుటుంబాలుగా నమోదు కాగా... వీరిలో ఇప్పటివరకు 70,272 కుటంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వివరించారు. వీరిలో అత్యధికంగా 26,340 బీసీ కుటుంబాలు, 14,024 ఎస్సీ కుటుంబాలు, 13,115 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని తెలిపారు.

## పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా 'లింగంశెట్టి'

**గుంటూరు, జూన్ 4 (వార్తాప్రభ) :** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా మాజీ శాసనసభ్యులు, పార్టీ సీనియర్ నేత లింగంశెట్టి ఈశ్వరరావు నియమితులయ్యారు. ఆమంచి కృష్ణమోహన్, షేక్ మస్తాన్ వలీ, మెరజోతు సూర్యనాయక్, ఉడతా వెంకటరావు యాదవ్, సయ్యద్ జవీద్ అన్వర్, అరిగెల అరుణ కుమారి సభ్యులుగా నియమితులయ్యారు. ఈమేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యుడు కె.సి.వేణుగోపాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ గా నియమితులైన లింగంశెట్టి ఈశ్వరరావు 1978 - 82 మధ్యకాలంలో గుంటూరు-1 శాసనసభ్యునిగా, ప్రభుత్వ విప్ గా సేవలందించారు. ఆపై నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారు. ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

- రేపు క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం
- ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,జూన్ 4 (వార్తాప్రభ) :** ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి మరియు ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

# 5ఏళ్లలో సాధించలేని పెట్టుబడులు 11నెలల్లోనే సాధించాం!

- 11నెలల్లో 9.5లక్షల కోట్ల పెట్టుబడులు, 8.5లక్షల ఉద్యోగాలకు ఒప్పందం
- పరిశ్రమలు ప్రారంభమయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- ఒకవైపు పెట్టుబడుల ఆకర్షణ... మరోవైపు పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి
- ఉపాధి కల్పన మంత్రుల కమిటీ సమావేశంలో మంత్రి నారా లోకేష్



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** అయిదేళ్ల వైసిపి ప్రభుత్వంలో సాధించలేని పెట్టుబడులను చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం 11నెలల్లో సాధించిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, ఉపాధి కల్పన మంత్రుల కమిటీ చైర్మన్ నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో లోకేష్ అధ్యక్షతన 20లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై మంత్రులు, ఉన్నతస్థాయి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 9.20లక్షల కోట్ల విలువైన 78భారీ పరిశ్రమలు, 13,895 కోట్ల విలువైన 1,19,580 చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని యువతకు 8.5లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో భారీపెట్టుబడులు, అత్యధిక ఉద్యోగాల కల్పించేందుకు ముందుకు వచ్చిన ఎన్ టిసిపి, బిపిసిఎల్, రిలయన్స్, టాటా పవర్ వంటి సంస్థలకు పరిశ్రమలవారీగా ఈడిబిలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ (పిఎంయు)లను ఏర్పాటుచేసి, పరిశ్రమ స్థాపించేవరకు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు సంబంధించి భూమితోపాటు ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన కల్పించాలని అన్నారు. అతిపెద్ద తీరప్రాంతం కలిగిన మన రాష్ట్రంలో పర్యాటకరంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, బీచ్ టూరిజం అభివృద్ధిపై దృష్టిసారించాలని కోరారు. విశాఖలో ఒబెరాయ్, వరుణ్ బీచ్ శాండ్స్ వంటి స్టార్ హోటళ్ల నిర్మాణాలకు అవసరమైన అనుమతులతోపాటు ప్రభుత్వపరంగా పవర్, వాటర్ వంటి సదు-పాయాలను సమకూర్చాలని అన్నారు. రాష్ట్రంలో బీచ్ శ్యాండ్, కోల్ గ్యాసిఫికేషన్ మైనింగ్ రంగాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను అన్వేషించాలని అన్నారు. రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు అవసరమైన మానవవనరులను సమకూర్చేందుకు యువతకు నైపుణ్యశిక్షణ అందించాలని, స్కిల్ ఎకోసిస్టమ్ కల్పించాలని అన్నారు. బిసిసిఐ సహకారంతో అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వరల్డ్ క్లాస్ స్టేడియం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని, దీనిద్వారా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు వీలుగా వాట్సాప్ గవర్నెన్స్ తో అనుసంధానం చేయాలని అన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)ల ద్వారా ఎక్కువమందికి ఉపాధి లభించే అవకాశమున్నందున ఆ పరిశ్రమలకు పెట్టుబడుల మద్దతు కోసం పిఎంఇజిపి తో అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు.

# కూటమి సంవత్సర పాలన విజయవంతం

- జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు
- జనసేన పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్,ఎంపీ కేశినేని చిన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు







**విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ అరాచక అవినీతి పాలనను ప్రజలు అంతం చేసి సంవత్సరం కాలమయిందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు విజయవాడ ఇస్కాన్ టెంపుల్ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులతో సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమాలు, భారీ కేక్ కటింగ్ తో పాటు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై సంవత్సరం పూర్తయైన సందర్భంగా రాష్ట్రమంతా పండగ వాతావరణం లో నేడు జనసేన పార్టీ మరియు కూటమి ఆధ్వర్యంలో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రజలు నరకాసుర వధ చేసి సంవత్సరకాలం అయ్యిందన్నారు. గత ఐదు సంవత్సరాల అరాచక పాలనను ప్రజలు తరిమికొట్టారని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అందుతున్న సుపరిపాలనను బట్టి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమాలను ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్న కూటమి నాయకులకు ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు.


IN THE COURT OF THE HON'BLE 2nd ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) VIJAYAWADA
I.A. No. 536/2024
I.A. No. 537/2024
IN
CREDITORS I.P. No. 55/2023
BETWEEN :
Eadhi Srinivasa Rao ... Petitioner
And
Kundeti Durga Rao And Others ... Respondents
To
Respondent No. 2 : Kundeti Venkata Durga Ramadevi, W/o. (Late) Durga Rao, D.No.11-4-9, 2nd Floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada - 520002.
Respondent No. 3 : Kundeti Prasad, S/o. (Late) Durga Rao, D.No. 11-4-9, 2nd Floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada - 520002.
Respondent No. 4 : Kundeti Bhuvaneswari, D/o. (Late) Durga Rao, D.No. 11-4-9, 2nd Floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada - 520002.
Please take notice that the above Petitionsposted to 26-06-2025 for Your appearance and so that all of you are summoned to appear before the Court on that Day at 10-30 A.M. Else the suit will be decided in your absence.
Court Adjournment Date : 26-06-2025
Bevara Atchuteswar
Gundu Gangadhar
Advocates for Petitioner
Vijayawada.
04-06-2025


# జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం

- యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంస



**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేష్... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్ ను ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికి జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేష్... పవన్ కళ్యాణ్ తో పంచుకున్నారు.

# విధ్వాసకారుడి కబంధ హస్తాల నుండి ప్రజలకు విముక్తి

- జగన్ కు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని 50 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లాడు.
- సంపదను సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబే.....
- రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేక జగన్ నాటకాలు
- పేదల కోసం అన్న క్యాంటీన్లు తెరిచాం
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్

**అమరావతి,జూన్ 4 (వార్తాప్రభ) :** విద్యాసకారుడి కబంధ హస్తాల నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజలు విముక్తి పొందిన రోజు అని, గత ఐదేళ్లు రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం నరకయాతనను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే జగన్ రాష్ట్రాన్ని 50 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ విమర్శించారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెన్నుపోటు గొడ్డలి వేటు పేటెంట్ జగన్ దే అన్నారు ఆంధ్రప్రదేశ్లో ప్రజలు ఆశీర్వదించి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు గత ఏడాదిగా అమరావతిలో అభివృద్ధి పనులు స్పీడుగా జరుగుతున్నాయని రెట్టింపు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అతివేగంగా జరుగుతున్నాయని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చి సంవత్సరం పూర్తి అయిందని ఆయన తెలిపారు ఐదేళ్లు వెన్నుపోటు పొడిచిన జగన్ వెన్నుపోటు దారుడే నని అందుకే రాష్ట్ర ప్రజలు జగన్ ను ఇంటికి పంపారని ఆయన విమర్శించారు 151 సీట్లు వచ్చాయని జగన్ విరవిగిపోయాడని అందుకే కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు 164 సీట్లు ఇచ్చారని జగన్ కు ప్రజలు 11 సీట్లుకే పరిమితం చేశారని ఆయన తెలిపారు జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని జగన్ ఆపేసాడని మూడు రాజధానుల నాటకమాగాడని ఆయన విమర్శించారు తల్లి చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి రాష్ట్రం పట్ల నిజాయితీగా ఉంటారా అని ఆయన ప్రశ్నించారు.

# జర్నలిస్టుల సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధించండి..

-ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్








**విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వాల హయాంలో ఉన్న జర్నలిస్టు సంక్షేమ పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్టు, ఏ.పీ.ఎం.పీ.ఏ. రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకటరమణ జన్మదిన సందర్భంగా చిట్టి నగర్ లోని శ్రీ గౌతమి విద్యాసంస్థల ప్రాంగణంలో నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ రామ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం అనేక జీ.ఓ.లను విడుదల చేసే ప్రభుత్వాలు మీడియా అక్రిడిటేషన్ జీ.ఓ.విషయంలో తీవ్ర ఆలస్యం చేస్తూ ఉండటం వల్ల వర్కింగ్ జర్నలిస్టులు అభద్రతా భావానికి గురి అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రాని మీడియా జర్నలిస్టులు అందరికీ సులభతరంగా అక్రిడేషన్ మంజురు అయ్యేవిధంగా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో వచ్చి విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఉన్న జర్నలిస్టు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, జర్నలిస్టు హెల్త్ కార్డు, సంక్షేమ నిధి తక్షణమే పునరుద్ధరించాలని శ్రీ రామ్ యాదవ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలలో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు పెన్షన్స్ సౌకర్యం అమలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వర్కింగ్ మీడియా ప్రతినిధులకు 10,000 పెన్షన్ సౌకర్యాన్ని కలిగించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల మీద, పత్రిక కార్యాలయాల మీద దాడులు దాడులు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే మీడియా దాడుల నిరోధక కమిటీని ఎర్పాటు చేయాలని వారు కోరారు. ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నగర ప్రధాన కార్యదర్శి "అంతరాత్మ" గుర్రం శ్రీనివాస రావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతిమ తీర్పు వల్లూరు ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ తిరుమల శెట్టి నాగేశ్వరావు, ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ నగర నాయకులు నాగోతి శ్రీనివాసరావు (ఎన్.ఎస్.అర్.),ఆర్ కోటేశ్వరరావు, సుంకర సందీప్, యరజర్ల నాగరాజు, హరి ప్రసాద్ రెడ్డి పోతిన బాలాజీ, లంక చరణ్, వాంద్రసి బంగార్రాజు, సాయి, ఆనంద్, పొట్నూరి శివ,చిలి వేలు సురేంద్ర బాబు, నాగోతి శ్రీనివాసరావు, వై వి ఎస్ భరత్ రావు,కొల్లి దుర్గారావు, మౌళి, పిల్ల ఆనంద్, టి. పనింద్ర తదితరులు పాల్గొని "యేమినేని" వెంకటరమణ ను ఘనంగా సత్కరించారు.

# పాలనలో విఫలమైన చైర్ పర్సన్ కటకం రాజీనామా చేయాలి

### -డిమాండ్ చేసిన పట్టణ టిడిపి



**పెడన,జూన్ 4 (వార్తాప్రభ) :** గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ పాలనలో విఫలమైన వైసీపీ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ తన పదవికి రాజీనామా చేయాలని పట్టణ టిడిపి డిమాండ్ చేసింది. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ కమిషనర్ ఘోరంగా విఫలమయ్యారని చైర్పర్సన్ ఇటీవల ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చైర్పర్సన్ వ్యాఖ్యలను ఖండిస్తూ టిడిపి స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య నీటి సంఘం అధ్యక్షుడు కమ్మగంటి వెంకటేశ్వరరావు మాజీ కౌన్సిలర్ యర్రా రాజా తదితరులు మీడియాతో మాట్లాడుతూ చైర్ పర్సన్ కు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అంటే కనీస గౌరవం లేదన్నారు. పట్టణంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని శాసనసభ్యుని దృష్టికి తీసుకువెళ్లే విషయంలో చైర్పర్సన్ విఫలమయ్యారన్నారు. చెత్త ఎత్తే బాధ్యత మున్సిపల్ కమిషనర్ ది కాదని అన్నారు. ఆ బాధ్యత పూర్తిగా చైర్పర్సన్ దే అని చెప్పారు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ వేణుగోపాల్ రావు హయాంలో పారిశుధ్య నిర్వహణ బ్రహ్మాండంగా ఉండేదని అన్నారు 2006వ సంవత్సరంలో పారిశుధ్య నిర్వహణలో టీడీపీ పాలకవర్గం రాష్ట్రంలోనే ఆరవ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈసమావేశంలో హమీదుల్లా పరసా జితేంద్ర పరసా సూర్యనారాయణ బూసం ఆనందరావు అబ్దుల్ ఖదీర్ అనుముల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తరంజన్ గ్రేడ్ టు శాఖ గ్రంథాలయంలో వివిధ అంశాలపై విజ్ఞాన తరగతులు





**విజయవాడ, జూన్ 4 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు బుధ వారం వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా వివిధ తరగతులు నిర్వహించబడినవి. అందులో భాగంగా రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కే శేష బాల చే నీతి కథలు, దేశభక్తి గీతాలు, పుస్తక పఠనం, ప్రభాస్ కాలేజ్ లెక్చరర్ ఇ.వి ప్రేమ్ కుమార్ చే జనరల్ నాలెడ్,రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆర్ శ్రీనివాసులు చే స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులపై శిక్షణ ఇచ్చారు. అదే విధంగా ఈ సందర్భంగా 3వ, తరగతి నుండి 10వ, తరగతి వరకు సీనియర్స్ మరియు జూనియర్స్ విభాగంలో విద్యార్థిని విద్యార్థులకు " మ్యూజికల్ చైర్స్ గేమ్" మరియు లెమన్ & స్పూన్ అను అంశములలో ఆటల పోటీలు నిర్వహించ బడినవి. రిసోర్స్ పర్సన్స్ ఇవి ప్రేమ్ కుమార్,ఆర్ శ్రీనివాసులు, ఎండి అమీనా తదితరులు న్యాయ నిర్ణయతలుగా వ్యవహరించడమైనది. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ పర్యవేక్షించగా ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొనడమైనది. వేసవి విజ్ఞాన తరగతులలో వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు దాతల ద్వారా పుస్తకాల వితరణ జరిగింది.వేసవి విజ్ఞాన తరగతులలో శిక్షణ పొంది వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిమిత్తం దాతలు తలారి వేణుగోపాల్ రిటైర్డ్ ఓ. ఎన్. జి సి జనరల్ మేనేజర్ రూ. 8,615/- (అక్షరాల ఎనిమిది వేల ఆరువందల పదిహేను రూపాయల విలువ కలిగిన) జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ (గ్రామర్, డిక్షనరీస్, డ్రాయింగ్ బుక్స్, టేబుల్ బుక్స్, దేశభక్తి గీతాలు, నీతి కథల పుస్తకాలు, జాతీయ నాయకులు చరిత్రలు తదితర పుస్తకాలు గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ కు అందజేయడమైనది. పుస్తకదాత గోపాల్ గతంలో గ్రంథాలయ పాఠకులు, చిన్నతనంనుండి గ్రంథాలయంను ఉపయోగించుకొని ఉన్న స్థానాన్ని అధిరోహించి, గ్రంథాలయం ను మరియు విద్యార్థులను ప్రేమించి బహుమతుల నిమిత్తం స్టాండర్డ్ పుస్తకాలు అందజేసిన దాతను సంపత్ కుమార్ హృదయపూర్వకంగా అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రంథాల అధికారి సంపత్ కుమార్ పుస్తక పఠనం గురించి మాట్లాడుతూ గొప్ప పుస్తకాలలో గొప్ప వ్యక్తులు మనతో మాట్లాడతారని అత్యంత విలువైన ఆలోచనలు అందిస్తారన్నారు. అందుకే ప్రతి విద్యార్థి పుస్తకాన్ని ప్రేమించి, చరవాణికి దూరంగా ఉండాలని, అవసరమైనంత మేరకు మాత్రమే చరవాణి ఉపయోగించాలన్నారు. పుస్తక పఠనం ఒక అలవాటుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, దాతలు వేణుగోపాల్ బాల్య స్నేహితులు ఎన్ సి ఎస్ రంగ నాథ చార్యులు రిటైర్డ్ ఆర్ యం ఫార్మసీ, రిసోర్స్ పర్సన్స్, విద్యార్థులు తదితరులు పాల్గొనడమైనది.

# జేఈఈ లో వేదాంతు విద్యార్థి దక్ష్ కి జాతీయస్థాయి 15 ర్యాంకు




**విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** భారత దేశంలో ఉన్న జె ఈ ఈ తయారీ ప్లాట్ఫామ్ లలో అగ్రహామీగా ఉన్న వేదాంతు విద్యాసంస్థ తాజాగా విడుదలైన జేఈఈ అడ్వాన్సడ్ 2025 లో ఫలితాల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా వేదాంతు సహ వ్యవస్థాపకులు & విద్యావేత్తల అధిపతి ఆనంద్ ప్రకాష్, వంశీకృష్ణ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో బెంగుళూరు కి చెందిన వేదాంతు విద్యార్థి దక్ష్ తయలియా ఇండియా మొత్తం లో 15 ర్యాంక్ ని సాధించారని చెప్పారు. గణితం లో 120 మార్కులు స్కోర్ చేసి కర్ణాటకా రాష్ట్రం లో మొదటి ర్యాంక్ తో నిలిచాతన్నారు. వేదాంతు యొక్క 3 సంవత్సరాల లాంగ్ టర్మ్ బ్యాచ్ కి చెందిన విద్యార్థి దక్ష్ తో పాటూ గోరఖ్పూర్ నుంచి వచ్చిన ప్రఖర్ సింగ్ కూడా ఆల్ ఇండియా స్థాయిలో 92 వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా జేఈఈ లో వేదాంతు విద్యార్థులు 8 మంది టాప్ 100లో, 20 మంది టాప్ 500లో, 83 మంది టాప్ 5,000లో స్థానం సంపాదించారన్నారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో వేదాంతు విద్యార్థులు మంచి ప్రతిభ చూపారన్నారు. వేదాంతు దాని ఆఫ్లైన్ లెర్నింగ్ సెంటర్( వీఎల్ సీ )లను ఇండియా అంతటా విస్తరించిందన్నారు. ఈ కేంద్రాలు మంచి చదువు ని, నిర్మాణాత్మక కార్యక్రమాలు, సాంకేతికతతో కూడిన వాతావరణంలో లోతైన మార్గదర్శకత్వం ఎల్ వాటి ప్రధాన భాగంలో అత్యధిక వ్యక్తిగత శ్రద్ధ, వారి మొదటి పూర్తి విద్యా కార్యక్రమాల్లో అద్భుతమైన ఫలితాలను అందిస్తున్నాయన్నారు.

# వెన్నుపోటుకి క్యారఫ్ అడ్రస్ చంద్రబాబు నాయుడు స్వామి దాస్



**తిరువూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు నుండి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా నడుచుకుంటూ వెళ్లి బోసు బొమ్మ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు అక్కడనుండి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో మాధురికి మెమరాండం సమర్పించారు మీడియాతో స్వామి దాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా సంవత్సరకాలం పూర్తయింది ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ఒకటి నెరవేర్చలేదు మహిళలకుప్రతి నెల 1500 రూపాయలు ఇస్తానని చెప్పి వెన్నుపోటు పొడిచాడు ఎంతమంది పిల్లలు చదువుకుంటే నీకు 15000 వేలు నీకు 1500 నీకు 15000 వేలు ఇస్తానని చెప్పి విద్యార్థులను వెన్నుపోటు పొడిచాడు నిరుద్యోగ యువతకు ప్రతి నెల 3000 నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి వెన్నుపోటు పొడిచాడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని చెప్పి రాష్ట్రం ఉన్న మహిళలను వెన్నుపోటు పొడిచాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నేను గ్యారెంటీ అని చెప్పిన పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడట్లేదు సమాధానం చెప్పాలి జగన్మోహన్ రెడ్డి గారు గర్జించారు మీ పాలనలో ప్రజలకు ఎవరికీ అన్యాయం జరగట్లేదు ప్రజలకు వెన్నుపోటు అంటే గుర్తొచ్చేది చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి 2.0 ప్రకటించారు రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టడం ఖాయం మీ కూటమి అరాచక పాలనకు ప్రజలు చమర గీతం పాడటం ఖాయం అని స్వామి దాస్ హెచ్చరించారు

# వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైసిపి శ్రేణుల భారీ ర్యాలీ






**పెడన,జూన్ 4 (వార్తాప్రభ) :** ప్రజలకుబి బిహామీలిచ్చి వాటిని గాలికోదిలేసి చంద్రబాబు చేసిన అన్యాయాలపై బుధవారం నాడు పెడనలో వైయస్ఆర్ సీపీ శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించాయి. మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏడాదిగా చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తూ పెడన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి తోటమూల ఎమ్మార్వో కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ గా వెళ్లి మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేసారు. పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాము మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోంది. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదు. దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను రాము ఎండగట్టారు. అక్రమ కేసులకు వ్యతిరేకంగా తాము కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు మైలా రత్నకుమారి వేములు సురేష్ బాబు బూరగడ్డ శ్రీ కుమార్ బొడ్డు శ్యామలాదేవి సంగా మధు రాజులపాటి అచ్యుతరావు కూనసాని గరుడ ప్రసాద్ కటకం ప్రసాద్ బండారు ఆనందప్రసాద్ బండారు మల్లికార్జునరావు కొండవీటి నాగబాబు గరికపాటి రామానాయుడు లోయ ఆంజనేయులు మెట్ల గోపి ప్రసాద్ సిరివెళ్ల జయేశ్ రౌతుల ప్రసాద్ కోమట్ల అనిల్ కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అభిమానులు భారీ ఎత్తులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఏడాది పాలనలో ఆనందంగా ప్రజలు కూటమి నేతలు వెల్లడి




**కాకినాడ, జూన్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అరాచక వైసీపీ పాలనకు ముగింపు,కూటమి ప్రభుత్వ పాలనకు నేటితో ఏడాది గడిచిందని కూటమి నేతలు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్రంలో టీడీపీ,జనసేన, భాజపా ఉమ్మడి పార్టీల కూటమి పాలన మొదటి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ కూటమికి చెందిన నాయకులు కాకినాడ ఏడిబి రోడ్డు కొప్పవరంలోని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి ఏడాది పాలనలో ప్రజలకు అందుతున్న పథకాలు, పాలనా తీరును గురించి వివరించారు.కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి చేసిందన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వివిఎన్ వర్మ, బీజేపీ నేతలు యెనిమిరెడ్డి మాలకొండయ్య,పైడా భవన ప్రసాద్,ఎంపీ సానా సతీష్ బాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, టీడీపీ నేత పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,టీడీపీ నాయకులు తోట నవీన్, వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు,బోళ్ల కృష్ణమోహన్,వెన్నపు చక్రధర్ రావు,ఎంపీ సానా కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సరిగ్గా సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్ర మార్చిన రోజు




**తిరువూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు నిజమైన వెన్నుపోటు దారులు ఎవరైనా ఉన్నారా అంటే అది వైయస్ జగన్ మాత్రమే సొంత పార్టీకి కార్యకర్తలకు కూడా వెన్నుపోటు పొడిచింది జగనే...ఎమ్మెల్యే కొలికపూడి సరిగ్గా సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను మార్చిన రోజు బాక్స్ బద్దలైన రోజు...ఎమ్మెల్యే కొలికపూడి చంద్రబాబు నాయుడు పాలన అనుభవం పవన్ కళ్యాణ్ నిజాయితీతో కూడిన అనుభవం మోడీ అభివృద్ధి మంత్రం అన్ని కలిసి కూటమి రూపంలో ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ పట్టిన పిడను వదిలించిన రోజు.. ఎమ్మెల్యే కొలికపూడి మద్యపానం నిషేధం అన్నాడు నాసిరకం మద్యం పేరిట వేల కోట్లు సంపాదించాడు మద్యపానం పేరిట మధ్య ప్రజలను వెన్నుపొడిచింది జగన్ గాదా వైయస్సార్ ఫ్యామిలీకి 45 సంవత్సరాలు రాజకీయ జీవితం ఇచ్చిన రాయలసీమ ప్రాంతానికి నీటి ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టాడా జగన్ అధికారంలో వచ్చిన ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానన్నాడు కానీ సాక్షి క్యాలెండర్ ఇచ్చాడు ఇది వెన్నుపోటు కాదా జగన్ అధికారంలో రావటానికి కారణమైన ఎస్సీ ఎస్టీల కార్పొరేషన్లను రద్దుచేసి వారిని వెన్నుపోటు పొడిచింది నిజమా కాదా చంద్రబాబు పవన్ కళ్యాణ్ సుమారు 21 కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటికి నిధులు సమకూర్చింది వారి అభివృద్ధికి దోహదపడుతుంది నిజమా కాదా జగన్ తల్లి విజయమ్మ, చెల్లి అయిన షర్మిల కి సండూర్ ప్రాజెక్టు సరస్వతి ఇండస్ట్రియల్ కేటాయించిన వాటాలను కూడా కోర్టు ద్వారా వెనక్కి అడగటం మరి తల్లికి చెల్లికి వెన్నుపోడటం కాదా చావులకు,గంజాయి బ్యాచ్కి ఇబ్బంది వచ్చినప్పుడు మీరు బయటకు వస్తున్నారు చంద్రబాబు నాయుడుకి పరిపాలనలో అమరావతి నిర్మాణం అమరావతి పున నిర్మాణం పేరిట వేల కోట్ల పెట్టుబడి పట్టిన కంపెనీలు తమ కార్య కలపాలు ప్రారంభించాయి ఐదు సంవత్సరాల్లో జగన్ చేసిన అడ్రస్ లేని అభివృద్ధి ఇప్పుడు ప్రారంభమైంది అమరావతి పుణ్య నిర్మాణం మోడీ చేతుల మీదుగా మరలా కారం ఏమైంది ఓ పక్క పరిశ్రమ స్థాపన ఉద్యోగాలు పోలవరం వేగంగా సాగుతున్నాయి

# గంజాయి తరలిస్తున్న యువకులు అరెస్ట్



**తిరువూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణము శివారు ఆంధ్రా- తెలంగాణా బోర్డర్ లోని సంత చెక్ పోస్ట్ వద్ద సీలేరు నుండి విజ యవాడకు గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను తిరువూరు CI, కే.గిరిబాబు గారు తిరువూరు పోలీసు స్టేషన్ SI, కే.వి.జి.వి. సత్యనారాయణ మరియు సిబ్బంది తో కలిసి పట్టుకొని వారి వద్ద నుండి 8 కేజీల గంజాయి సుమారు రూ.40,000/- ల విలువ గల గంజైని, ఒక పల్సర్ మోటార్ సైకల్ ను స్వాధీనపరచుకొని ముగ్గురు యువకులలో ఒకరైన మైనర్ బాలుడను జువనైల్ హోం కు, మిగిలిన ఇద్దరు వ్యక్తులను తిరువూరు కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది. తిరువూరు సర్కల్ పరిధిలో ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణా ల్ల వాడకం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని అని CI, కే.గిరిబాబు తెలిపారు.

**అరెస్టు అయిన నిందితుల వివరములు:** 1) మద్దిరాల లోకేష్ ఏ లోకి, S/o దేవదాసు, 19 సంవత్సరాలు. కులము SC మాల, లక్ష్మీపురం గ్రామము, తిరువూరు మండలం. 2) కళ్యాణపు వంశీ, G/o ఆదినారాయణ, వయస్సు:22సం, కులము:కాపు, శివాలయం పక్కన, మధిర టౌన్ & మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

# కూటమి ప్రభుత్వానికి మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు..



**తిరువూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** అరాచక పాలనపై ధర్మ యుద్ధం చేసి దుష్ట పాలకులకు చరమగీతం పాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ధన్యవాదములు. వినాశనం వైపు వెళుతున్న రాష్ట్రాన్ని కాపాడుకుని రాష్ట్రంలో సుపరిపాలనను ప్రారంభించి సంక్షేమం మరియు అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్న కూటమి ప్రభుత్వానికి అలాగే తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు కొలికపూడి శ్రీనివాసరావు కి మరియు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కి హృదయపూర్వక శుభాకాంక్షలు.

# వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవడానికి స్కూల్ అసిస్టెంట్లకు తగిన సమయం ఇవ్వండి..

- కేవలం 12 గంటల్లో మొత్తం వెబ్ ఆప్షన్స్ పెట్టమని ఒత్తిడి చేయడం భావ్యం కాదు
- ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ అంతా గందరగోళంగా ఉంది
- తప్పనిసరిగా బదిలీ అయ్యే ఉపాధ్యాయులపై హడావుడిగా తీసుకునే ప్రభావం రాబోయే ఎనిమిది సంవత్సరాలు ఉంటుంది.
- ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ, జూన్ 4 (వార్తాప్రభ) :** నిన్న రాత్రి వరకు ఫైనల్ సీనియారిటీ లిస్టు అందుబాటులో పెట్టకుండా ఈరోజు సాయంత్రం లోపు అందరూ స్కూల్ అసిస్టెంట్లు వెబ్ ఆప్షన్స్ పెట్టాల్సిందే అని సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రధానోపాధ్యాయులతో ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం భావ్యం కాదని ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుని తప్పనిసరి బదిలీల్లో ఉండే ఉపాధ్యాయులు ఉన్న ఖాళీలన్నింటిని జిల్లా మొత్తం గా చూసుకుని పెట్టాల్సి ఉంటుందని ఏమాత్రం పొరపాటు జరిగిన ఉపాధ్యాయులు ఎనిమిది సంవత్సరాలు ఇబ్బంది పడాల్సి వస్తుందని కాబట్టి ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయకుండా తగిన సమయాన్ని వెబ్ ఆప్షన్ కోసం ఇవ్వాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు ప్రకటనలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సీనియార్టీ లిస్టులు ,వేకెన్సీ పొజిషన్స్ డిస్ప్లే చేయకుండా అధికారులు నిన్న రాత్రి ఫైనల్ సీనియర్ టి లిస్టు విడుదల చేసి రెండు రోజులు సమయం ఇస్తామని ఇప్పుడు కేవలం 12 గంటల్లోపు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని టార్గెట్లు పెట్టడం భావ్యం కాదన్నారు. ఇప్పటికే మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టు ఎవరికి ఏ ప్రాతిపదికన కేటాయించారు తెలియక కనీసం ఫైనాన్స్ సీనియార్టీ లిస్టు డిస్ప్లే చేయకుండా మూడు రోజులు తర్వాత ట్రాన్స్ఫర్ ఆర్డర్లో పెట్టడంతో వెబ్ కౌన్సిలింగ్ విధానాలపై ఉపాధ్యాయుల్లో అనేక అనుమానాలు ఉన్నాయని, ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తూ మరింత ఆందోళన కు గురు చేయవద్దన్నారు. అధికారులకు కేవలం ఇది ఒక ప్రక్రియ మాత్రమే అనీ ఉపాధ్యాయులకు తమ కుటుంబాలతో రాబోయే రోజుల్లో ఎక్కడ పని చేయాలో, అక్కడ ఎనిమిది సంవత్సరాలు ఉండటం పై ప్రభావం చూపుతుందని కావున ఒత్తిడి చేయకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉపాధ్యాయులు బదిలీ కౌన్సిలింగ్ ప్రక్రియను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# సూర్య కుమార్ కి అభినందనలు



**పోడూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిన అంతర్జాల బాలల కథా సమ్మేళనం లో చింతల గరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ వినిపించిన బాలల కథ పలువురి విశ్లేషకుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ చే పాలకొల్లు లో సత్కరించ బడిన సూర్య కుమార్ ని బాల కథా సమ్మేళనం నిర్వాహకులు కేశిరాజు రాం ప్రసాద్, బాలల కథా రచయిత్రి గుడిపూడి రాధికా రాణి, సహస్రావధాని కడిమెళ్ళ వరప్రసాద్, మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్, జి.వి.సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్,యం.పి.టి.సి విప్పర్తి శారద, శీలం శ్రీనివాసు, వడ్లపాటి మోహన్ రంగ, గజల్స్ కృష్ణ, బండి ప్రసాద్, లైబ్రేరియన్ వర్ధనపు శాంత కుమారి తదితరులు సూర్య కుమార్ ని అభినందించారు.



**చిత్తరంజన్ గ్రేడ్ 2 గ్రంథాలయం కు పుస్తకాల వితరణ దాత అయ్యిన రిటైర్డ్ ఓ.ఎన్.జి. సి. జనరల్ మేనేజర్ తలారి వేణుగోపాల్ గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ కు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం**

-విజయవాడ,జూన్ 4 (వార్తాప్రభ) :

# పోలింగ్‌బూత్‌ల సవరణలపై సమీక్ష

**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ బూత్లు అవసర మైన చోట సవరణలు త్వరితగతిన పూర్తి చేయాలని గుడివాడ ఎన్నికల అధికారి ఆర్డీవో జి. బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల పరిధిలోని పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, పోలింగ్ స్టేషన్ల విలీనం, మార్పులు, సౌకర్యాల కల్పనపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో ఓటర్లున్న పోలింగ్ బూత్ లో ఓటర్లను వేరే బూత్లకు మార్చడం, కొత్త పోలింగ్ స్టేషన్లను గుర్తించడం, ఎత్తైన భవనాల్లోని బూత్ల మార్పులు, మరణించిన వారి ఓట్ల తొలగింపుపై చర్చించారు. ఈ సమావేశంలో తహసీల్దారు వి.రామకోటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**రేషన్ డీలర్లతో సమావేశం.. :** దివ్యాంగులు, వృద్ధులకు 5వ తేదీలోగా వారి ఇళ్లకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని గుడివాడ తహసీల్దారు వి. రామకోటేశ్వరరావు రేషన్ డీలర్లకు ఆదేశించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం మండలంలోని రేషన్ డీలర్ల సంఘంతో సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ప్రథమ ప్రాధాన్యత ప్రకారం వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ పంపిణీ చేయడంలో డివిజన్లో గుడివాడ వెనుకబడి ఉన్నామన్నారు.

## వార్డు పర్యటనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట జూన్ 4 (వార్తప్రభ)**పట్టణంలోని స్థానిక 22వ వార్డు నందు వార్డు పర్యటనలో పాల్గొని ప్రజల సమస్యలను బుధవారం మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీలు, మంచినీటి సరఫరాకు సంబంధించి పైపులైన్లు, హ్యాండ్ బోర్లు తదితర అంశాలను గుర్తించి సదా సమస్యలను పరిష్కరించ నిమిత్తం చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడమైనది.

**ప్రజల నుంచి ప్రశంస** వార్డు పర్యటనలో భాగంగా పర్యటిస్తున్న నాయకులకు ప్రజల నుంచి ప్రశంసలు అందాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి సరిగా ఈరోజుకు సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఆశిస్తున్నామని ప్రజలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య )కి మా ఆశీస్సులు ఎల్లప్పుడు అందజేస్తామని ప్రజలు తెలియజేశారు. అలాగే స్థానిక 19వ వార్డు నందు అమ్మాని కాలేజీ నుండి ముత్యాలమ్మ గుడి రోడ్డు చివరి వరకు రోడ్డును పరిశీలించి రిలేయర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని అతి త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, నూకల సాంబ శివ రావు, మున్సిపల్ ఏఈ ప్రవీణ్, సచివాలయ సిబ్బంది, సిసి తాజుద్దీన్

## నేడు శ్రీ భక్త ప్రపర్తి ఆంజనేయస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం



**కంకిపాడు జూన్ 4 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని కోలవెన్ను శివారు గ్రామం అయిన మాదాసువారి పాలెం లో గురువారం రాత్రి శ్రీ సువర్చల సమేత భక్త ప్రపర్తి ఆంజనేయ స్వామి వారి 74 వ వార్షిక కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలియా కమిటీ ప్రతినిధి కొప్పరాజు సురేష్ తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులతో దంపతులతో కళ్యాణ మహోత్సవం నిర్వహించి. శుక్రవారం ఉదయం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్, మాజీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ పాల్గొంటున్నారన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జి.కొండూరులో యోగాసనాలు



**జి.కొండూరు :జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాలులో ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్, తహశీల్దార్ సి హెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జి.కొండూరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యముల పాఠశాలల నుంచి ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,గ్రామ సచివాలయం సిబ్బంది, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ల పర్యవేక్షణ లో యోగాసనాలు వేశారు. యోగా భారతీయ హక్కు అని,దీనిని మనం కాపాడుకోవాలని ఇది అందరి బాధ్యతని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. తహశీ ల్దార్ వెంకటేశ్వర్లు ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని.. ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యసన ముఖ్యమన్నారు.

## ప్లాంటేషన్ అవగాహనపై ప్రపంచ సైకిల్ యాత్ర



**కంకిపాడు జూన్ 4 (వార్తా ప్రభ, ప్రతినిధి)**తమిళనాడు రాష్ట్రానికి చెందిన మిథుసెల్వన్ ప్లాంటేషన్ పై అవగాహన కల్పిస్తూ ప్రపంచ సైకిల్ యాత్ర చేపట్టి బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సేవలను గుర్తించి ఎంపీడీవో అనూష మరియు సిబ్బంది శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ముత్తు సెల్వన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించాలని ఉద్దేశంతో ప్లాంటేషన్ పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన ప్రపంచ సైకిల్ యాత్రను ది. 21.12.2021 సంవత్సరము నుంచి మొదలుపెట్టి 34300కి.మీ లు పూర్తి చేయాలని సంకల్పంతో ఇప్పటివరకు తన యాత్రను 27600 కి.మీ లు వరకు దిగ్విజయంగా పూర్తి చేశారన్నారు. తాను అనుకున్న లక్ష్యానికి త్వరలో చేరుకోవాలని ఆకాంక్షించారు.

# బాలికల ఆత్మవిశ్వాసం "జెమ్"తో 100 రెట్లు పెంపు!!

- విద్యార్థినుల ప్రయత్నం ఆకాశమే హద్దుగా కొనసాగాలి
- ప్రకాశవంతమైన భవిష్యత్తుకు ఎన్టీపీసీ సిఎస్ఆర్ తోడ్పాటు
- 80 గిగావాట్ల ఉత్పత్తి స్తామర్థ్యం ఎన్టీపీసీ శక్తి
- సమ్మిళిత సమాజాన్ని సృష్టించగలమని గట్టిగా నమ్ముతున్నాము
- ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత
- దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖి సమంత







**పెద్దపల్లి/ ఎన్టీపీసీ : జూన్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)**బాలికల ఆత్మవిశ్వాసం "జెమ్"తో 100 రెట్లు పెంపు అవుతుంది అని ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత అన్నారు. ఈ మేరకు బుధవారం కాకతీయ కళాభవన్లో బాలికా సాధికారిత మిషన్ వర్క్ షాప్ 2025 ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందన్ కుమార్ రేఖా సమంత మాట్లాడుతూ..... నెల రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల నుండి 120 మంది బాలికలకు సాధికారత కల్పించడంలో కీలక పాత్ర పోషించింది అని తెలిపారు. నాణ్యమైన విద్య, ఆరోగ్య అవగాహన, జీవిత నైపుణ్యాల శిక్షణ అలాగే మార్గదర్శకత్వ అవకాశాలను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంలో కీలక పాత్ర పోషించింది అని అన్నారు. సమిష్టి ప్రయత్నాల ద్వారా, ప్రతి అమ్మాయి ప్రకాశవంతమైన భవిష్యత్తుకు దోహదపడే అవకాశం ఉందని నిర్ధారించుకోవడం ద్వారా, మరింత సమానమైన, సమ్మిళిత సమాజాన్ని సృష్టించగలమని మేము గట్టిగా నమ్ముతున్నాము" అని అన్నారు. ఈ వేడుకలో గత నెలలో బాలికలు సాధించిన విజయాలను ప్రదర్శించారు, వాటిలో సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యా ప్రాజెక్టులు, కళలు, చేతి పనుల ప్రదర్శన, యోగా, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన అలాగే వారు సంపాదించిన వివిధ జీవిత నైపుణ్యాలు ఉన్నాయి. బాలికలు తమ అనుభవాలను పంచుకున్నారు, తమకు లభించిన జ్ఞానం ఎన్టీపీసీ సంస్థ నుండి లభించిన ఫుడ్, అకామిడేషన్, ట్రైనింగ్ అలాగే శిక్షణ ఇచ్చిన టీచర్లకు, ఇన్స్ట్రక్టర్ల మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు, ఇది వారిని పెద్ద కలలు కనడానికి శ్రేష్ఠత కోసం కృషి చేయడానికి ప్రేరేపించింది అని తల్లిదండ్రులు తమ భావాలను పంచుకోవడం కార్యక్రమంలో హైలైట్. ఈ సందర్భంగా చిన్నారులకు అత్యంత ప్రియమైన తిను బండారాలను పంపిణీ చేశారు. బడా ఖానా ఏర్పాటు చేశారు. ఈ యొక్క ముగింపు వేడుకలలో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష, నాయకులు బాబర్ సలీం పాషా, ఉన్నత అధికారులు, హెచ్ఆర్ పర్సనల్ రూపాలి, దీప్తి మహిళా సమితి సభ్యులు, విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జెమ్ నవ భారత్ శక్తి!!

- సీఎస్ఆర్ నిర్వహణలో ఎన్టీపీసీ సేవలు అద్భుతం
- ప్రతి బాలిక శక్తి దేశానికి సేవలు అందించాలి
- బాలికల నైపుణ్యం మెరుగుపరచడమే లక్ష్యం
- క్రీడా, సాంస్కృతిక, విద్యా రంగంలో రాణించాలి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష







**పెద్దపల్లి/ ఎన్టీపీసీ : జూన్ 4 (వార్తాప్రభ ప్రతినిధి)** జెమ్ (గర్ల్ ఎంపవర్మెంట్ మిషన్ నవ భారత్ శక్తిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభివర్ణించారు. ఈ మేరకు బుధవారం ఎన్టీపీసీ పర్మనెంట్ టౌన్ షిప్ లోని కాకతీయ కళాభవన్ లో బాలికా సాధికారత మిషన్ 2025 ముగింపు వేడుకల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ముఖ్య అతిథిగా హాజరై ఎన్టిపిసి ప్రాజెక్టు హెడ్ అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి (డిఎంఎస్) అధ్యక్షురాలు రాఖీ సమంత, జాతీయ యూనియన్ నాయకులు బాబర్ సలీం పాషా, ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతను ప్రోత్సహించడం,బాలికల ప్రతిభను, సామర్థ్యాలను ప్రదర్శించడం అలాగే బాలికలు తమ భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండేలా చూడటం బాలికా సాధికారిక మిషన్ లక్ష్యం అని తెలిపారు. సీఎస్ఆర్ నిర్వహణలో ఎన్టీపీసీ సేవలు అద్భుతం అని ప్రశంసించారు. క్రీడా, సాంస్కృతిక, విద్యా రంగంలో బాలికలు రాణించాలి అని సూచించారు. విద్యార్థినుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కితాబునిచ్చారు.

# ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు మర్వలేనివి

### "అమెజాన్" కంపెనీ సహకారం తో 200 మంది పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూన్ 4 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదోడి లో గల జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో అమెజాన్ కంపెనీ సహకారంతో సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం రోజూ తెల్లవారుజామున నుంచి కష్టపడుతున్నారు. వారివల్లే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయి. పారిశుధ్య కార్మికులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తున్నారని, ప్రజలకు సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంత్ నాయక్,సుమన్,రాజు,శ్రీను, యాదయ్య,గోవింద్ జిహెచ్ఎంసీ సిబ్బంది భారత,కిస్తయ్య, మల్లేష్,అమెజాన్ సంస్థ ప్రతినిధులు,పారిశుధ్య కార్మికులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ లో పథకాలు సాధించిన సురేష్, తరుణ్ లను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య



**జగ్గయ్యపేట జూన్ 4 (వార్తప్రభ )** పట్టణం 22 వ వార్డ్ కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్ అదేవిధంగా మిట్టగూడెం నకు చెందిన గొట్టే ఉపేంద్ర కుమారుడు తరుణ్ లు జగ్గయ్యపేట పట్టణంలో ఐ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ శిక్షణ పొందుతూ మే నెల 30వ తేదీ, జూన్ 1వ తేదీన ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ జూనియర్స్ 93 కేజీల విభాగంలో సురేష్ ద్వితీయ స్థానం (సిల్వర్ మెడల్) ను, తరుణ్ సబ్ జూనియర్స్ 53 కేజీల విభాగంలో మూడవ స్థానంలో (బ్రౌన్జ్) మెడల్ ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని మెడల్స్ వేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. జగ్గయ్యపేటకు చెందిన ఐ జిమ్ వారు ఇతర రాష్ట్రాలకు పోటీలకు వెళ్ళి అక్కడ గెలుపొంది జగ్గయ్యపేటకు పేరు తీసుకొనిరావడం చాలా సంతోషంగా ఉందని ఇది జగ్గయ్యపేటకు చాలా గర్వకారణము అని తెలియజేస్తూ, క్రీడలు పిల్లల మానసిక ఉల్లాసానికి మరియు జీవిత గమ్యాలకు సోపానాలని తెలియజేస్తూ ఐ జిమ్ నుంచి జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ లో పథకాలు సాధించిన క్రీడాకారులు సురేష్, తరుణ్ మరియు జిమ్ యాజమాన్యం దొడ్డ దినేష్, కోచ్ సూరేపల్లి కొండ (బంగిరి) లను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అభినందించారు. కార్యక్రములో 18 వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు, నలజాల రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## శ్రీ శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి బోనాల మహోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ జూన్ 4 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ పరిధి రోడమేస్త్రి నగర్ లో శ్రీ శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానంమేరకు బుధవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. విచ్చేసి బోనాల మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 128 చింతల్ డివిజన్ అధ్యక్షులు రాజేశ్వర్ చారీ,మహిపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మని,ఆనంద్, సురేష్, కృష్ణ కుమార్,అంజి రాజు,స్వామి రాజు,మంజునాథ్,వేణు,శ్రీకాంత్ రెడ్డి,,ఈశ్వర్ రెడ్డి,శ్యామ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మానుష్య ప్రాంతంలో బ్యాగులో గుర్తుతెలియని మహిళ మృతదేహం



**నిజాంపేట్ జూన్ 4 (వార్తాప్రభ) :** బాచుపల్లి విజయదుర్గ ఓనర్స్ అసోసియేషన్ కాలనీలోని, రెడ్డిస్ ల్యాబ్ గోడ పక్కన గల నిర్మానుష్య ప్రాంతంలో ఒక బ్యాగు పడి ఉండి, దాని నుండి దుర్వాసన వస్తుందని సమాచారం మేరకు బాచుపల్లి పోలీసులు వచ్చి చూడగా బ్యాగులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉంది, ఆమె వయస్సు సుమారు 25 నుండి 35 సంవత్సరాలు ఉంటుందని, ఆమె ఒంటిపైన మెరూన్ కలర్ పంజాబీ డ్రెస్ ఉందని పోలీసులు అన్నారు. బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివరించారు. మృతురాలి ఆచూకీ తెలిసినవారు బాచుపల్లి పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్ జూన్ 4 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ వై.నర్సమ్మ (50), చింతల్ ద్వారక నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు (62), కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన సి.శ్వేత (21) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వై.నర్సమ్మ, బింగి ఆంజనేయులు, సి.శ్వేతలకు 6.10 లక్షల రూపాయలను మంజూరు చేయించి బాధితులకు ఎమ్మెల్యే ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాప్ రెడ్డి, వై.పాండు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యు సదస్సులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ జూన్ 04 (వార్తాప్రభ).** భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగి ంచుకోవాలని గ్రామ భూ సమస్యలకు నూతన భూ భారతి చట్టం ద్వారా అధికారులు సత్వర పరిష్కరిస్తారని,అందుకు ఈ సదస్సులను గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతపురం గ్రామం లో అంగన్వాడి,గ్రామపంచాయితీ భవనాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా కలెక్టర్ స్పందించి తక్షణమే తదుపరి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఎడిటోరియల్

## ప్రజా తీర్పుకు ఏడాది : టీడీపీ వైసీపీ గ్రాఫ్ ఎంత ?

ఏపీలో ప్రజా తీర్పునకు ఏడాది కాలం గడచింది 2024 ఎన్నికల్లో ఏపీలో దాదాపుగా నాలుగుంపావు కోట్ల మంది ఓటర్లు తమ విలక్షణమైన తీర్పును అందించారు. ఏకంగా చరిత్రలో కన్నీ వినీ ఎరుగని తీరులో టీడీపీ కూటమికి 164 సీట్లు అందించారు. అప్పటిదాకా 151 సీట్లతో అధికారాన్ని చలాయించిన వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు.మరి ఇంతటి భారీ విజయం కూటమికి దక్కడానికి కారణం ఏమిటి అలాగే వైసీపీ వైఫల్యాలు వెనక ఉన్నది ఏమిటి అన్న చర్చ గత ఏడాదిగా సాగుతూనే ఉంది. ఏపీలో 2019 ఎన్నికల్లో పేదలు దిగువ మధ్య తరగతి వర్గాలతో పాటు ప్రాంతాలకు కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు వైసీపీకి అధికారం అందించారు. అయితే వైసీపీ తన పాలనలో కేవలం సంక్షేమానికి కట్టుబడిపోవడంతో పాటు అభివృద్ధిని పక్కన పెట్టడంతో జనాలకు చిర్రెత్తుకుని వచ్చింది.మరో వైపు చూస్తే రాజకీయ కక్ష సాధింపులు కూడా పెద్దవి అయ్యాయి. ఆంధ్రుల సెంటిమెంట్ అయిన రాజధాని కలను నెరవేర్చకపోవడంతో పాటు మూడు రాజధానులు అని కొత్త నినాదం ఎత్తుకోవడం సైతం కారణం అయింది. ఇక ఉగ్యోగులు జై కొట్టినా సీపీఎస్ రద్దు కాకపోవడంతో వారంతా వైసీపీ మీద నిరసన వ్యక్తం చేశారు సచివాలయాలలో లక్షా పాతిక వేల ఉద్యోగాలు తీసినా యువత కోసం ప్రత్యేకంగా జాబ్ క్యాలెండర్ పెట్టి ఉద్యోగాలు ఇవ్వలేదన్న అసంతృప్తి వారికి ఏర్పడింది.వైసీపీ నేతలలో కొందరి భాష బాగా లేకపోవడంతో పట్టణ ప్రజలు వ్యతిరేకం అయ్యారు. అభివృద్ధి సైతం లేకపోవడం కూడా వారిని దూరం చేసింది. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్, పవన్ కళ్యాణ్ ని విశాఖలో నిర్బంధించడం వంటివి మైనస్ అయ్యాయి. మొత్తానికి వైసీపీ ఘోర ఓటమికి ఎన్నో కారణాలుగా నిలిచాయి.మరి ఏడాది కాలం గిర్రున తిరిగింది. వైసీపీ తాను పోగొట్టుకున్న వర్గాలను ఎంత వరకూ దగ్గర చేసుకుంది అన్నదే ఇక్కడ ప్రధాన పాయింట్. అయితే వైసీపీకి దిగువ మధ్యతరగతి పేద వర్గాలలో మళ్ళీ అనుకూలత కనిపిస్తోంది. దానికి కారణం వారు 2024 ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా మారి కూటమికి ఓటు వేయలేదు. ఎక్కువ సొమ్ములు పథకాల రూపంలో ఇస్తామన్న మాటకే కూటమికి వేశారు. దాంతో ఏడాదిగా పథకాలు పెద్దగా అమలు కాకపోవడంతో వారు తిరిగి వైసీపీ వైపు చూస్తున్నారు.ఇక ఎగువ మధ్య తరగతి ఉన్నత వర్గాలు ఈ రోజుకీ వైసీపీ వైపు చూడటం లేదు. దానికి కారణం కూటమి పాలనలో అభివృద్ధికి శ్రీకారం చుట్టడం, అమరావతి రాజధాని నిర్మాణానికి బాటలు వేయడం, అలాగే పోలవరానికి నిధులు కేంద్రం నుంచి రాబట్టడం, ఏపీకి పెట్టుబడులు తెచ్చే పనిలో కూటమి చిత్తశుద్ధిని చాటుకోవడం. ఇత్యాది అంశాల మూలంగా కూటమినే వారు సమర్ధిస్తున్నారు.అంతే కాదు ఉచిత పథకాల పట్ల వారు మొదటి నుంచి వ్యతిరేకంగా ఉన్నారు. అయితే దిగువ మధ్యతరగతి పేద వర్గాలలో మాత్రం కూటమి తీరు పట్ల అసంతృప్తి అయితే మొదలైంది. అది ఏ మేరకు పెరుగుతుంది అన్నది చూడాల్సి ఉంది. ఇక చూస్తే కనుక పట్టణ ఓటర్లు అంతా కూటమికి జై కొడుతున్నారనే చెప్పాలి. అక్కడ వైసీపీ తన గ్రాఫ్ ని పెంచుకోలేకపోయింది.వారిని ఒప్పించే మెప్పించే విధంగా తన అభివృద్ధి అజెండాను ఈ రోజుకీ ముందుంచలేకపోయింది అనే చెప్పాలి. గ్రామీణ ప్రాంతాలలో చూస్తే మార్పు కొంత మేర కనిపిస్తోంది. వైసీపీకి ఇక్కడే అనుకూలత ఉంది. అయితే అదే సమయంలో పల్లె పండుగ పేరుగో జరిగిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాల వల్ల కూటమికి కూడా గతం కంటే ఇపుడు మద్దతు పెరిగింది. గతంలో సాలిడ్ గా వైసీపీకి మద్దతుగా నిలిచిన వారు ఇపుడు కూటమికి కూడా కొంత మొగ్గు చూపిస్తున్నారు.ఇక మహిళల విషయానికి వస్తే రూరల్ మహిళలలో పెద్దలు వృద్ధులు వైసీపీకి కొంత అనుకూలంగా ఉంటే మధ్య వయసు వారు యువత మాత్రం కూటమి వైపు ఉన్నారు. ఎందుకంటే వారిలో కూటమి ఇచ్చిన హామీల ఆశలు ఇంకా అలాగే ఉన్నాయని అంటున్నారు.ఇక సామాజిక వర్గాల పరంగా చూసుకుంటే వైసీపీ 2024 ఎన్నికల్లో తాను కోల్పోయిన వర్గాలను దరి చేర్చుకునే ప్రయత్నం ఇంకా గట్టిగా మొదలెట్టలేదు. దాంతో కాపులు కూటమి వైపే ఉన్నారు కానీ ముందు ముందు ఏ మార్పు వస్తుందో చూడాలి. కమ్మలు ఎటూ టీడీపీకి సాలిడ్ గా సపోర్ట్ చేస్తారు. రెడ్లు 2024 ఎన్నికల తరువాత వైసీపీ మీద కోపం తగ్గించుకున్నారు.తమకంటూ ఒక పార్టీ ఒక నాయకుడు ఉండాలన్న ఆలోచన వల్లనే అలా రీపోలరైజ్ అవుతున్నారని అంటున్నారు. బ్రాహ్మణ వైశ్య క్షత్రియ సామాజిక వర్గాలలో అత్యధిక మద్దతు కూటమికే ఈ రోజుకీ ఉంది అని అంటున్నారు. ఇక ఏడాది కాలంగా చూస్తే వైసీపీ అధినేత జగన్ జనంలోకి రాలేదు. చంద్రబాబు అయితే ఎన్నో సార్లు జనం మధ్యకు వచ్చారు. దాంతో అయిదేళ్ల జగన్ ముఖ్యమంత్రిత్వం ప్రస్తుతం చంద్రబాబు సీఎం పాలనను బేరీజు వేసుకుంటున్న వారు బాబు అనుభవానికి ఆయన పెద్దరికానికి ఆయన కలుపుగోలు తనానికి మార్కులు వేస్తున్నారు.ఇక వైసీపీకి ఈ ఏడాదిలో గ్రాఫ్ అయితే పెద్దగా పెరగలేదు అనే అంటున్నారు. కూటమికి బలం ఏమిటి అంటే జనసేన మద్దతు కేంద్రంలోని నరేంద్ర మోడీ సహకారంగా ఉన్నాయి. దాంతో ఏపీలో కులాల సమీకరణ తటస్థ ఉన్నత వర్గాల ఓట్లు కూటమికే ఈ రోజుకీ అనుకూలంగా ఉన్నాయి. పేద దిగువ మధ్యతరగతి వర్గాలకు పథకాలను కనుక అమలు చేయగలిగితే కూటమికి రాజకీయంగా పెద్దగా సవాళ్ళు ఉండవనే చర్చ సాగుతోంది.

## సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ బహుకరణ



**విజయవాడ పశ్చిమజూన్ 4 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానిపురం 40 వ డివిజన్ కు చెందిన కొల్లి అంజన దేవి(52)కి బుధవారం సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ బహుకరించారు కొల్లి అంజనా దేవి పుట్టుకతో పోలియోతో ఇబ్బంది పడుతూ ఎటు కదలలేని పరిస్థితిలో ఉంది. తనకి ట్రై సైకిల్ అందించాలని మాజీ కార్పొరేటర్ అలుగుండ్ల సుబ్బారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు తెలపగా సుజనా ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ ను బహుకరించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది భవానిపురం లోని వారి నివాసానికి వెల్లి అందించారు. ట్రై సైకిల్ ఇచ్చినందుకు దివ్యాంగ మహిళ కొల్లి దుర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ (బాబీ) మంతెన తరుణ్, సుజనా మిత్రా కో ఆర్డినేటర్లు దొడ్ల రాజా, సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, జనసేన నేత సమ్మెట రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్టీఎస్ రోడ్ నిర్మాణం, ఎర్రకట్ట రోడ్డు అభివృద్ధిపై కలెక్టర్‌కు ప్రస్తుత పరిస్థితులపై వివరాలు తెలిపిన ధ్యాన చంద్ర

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం





**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిషాకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, బీఆర్టీఎస్ రోడ్ నిర్మాణం, ఎర్రకట్ట రోడ్ విస్తీర్ణ పనులపై ప్రస్తుత స్థితిగతుల వివరాలు ఇచ్చారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కమిషనర్ ఆయా ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుణదల నుంచి సత్యనారాయణపురం వరకు ఉన్న బీఆర్టీఎస్ రోడ్డును రైల్వే స్టేషన్ వరకు పొడిగించేందుకు అవసరమైన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న రోడ్డుపై స్పష్టత, రైల్వే అధికారుల భాగస్వామ్యంతో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రైల్వే సమన్వయంతో ఈ రోడ్డును పూర్తిచేస్తే, రైల్వే స్టేషన్ వరకు మెరుగైన రహదారి కనెక్షన్ లభిస్తుందని పేర్కొన్నారు. అలాగేఎర్రకట్ట వద్ద రానున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్, విస్తీర్ణం పనుల్లో ప్రభావితమవుతున్న ఇళ్ల వివరాలపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు డా. బాబు శ్రీనివాస్, డా. అన్నపూర్ణ, డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సురేఖ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా రంజకంగా సీఎం చంద్రబాబు పాలన

### తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ



**విజయవాడ పశ్చిమ, జూన్ 4: (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తోందని తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షుడు పేరాబత్తుల రమణ కొనియాడారు. బుధవారం చిట్టినగర్ లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పాలన పట్ల రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య, వితంతు, వికలాంగ, తదితరులకు ఇచ్చే పింఛన్లను భారీగా పెంచి లబ్ధిదారులకు అందజేయడంతో ఆయా వర్గాల వారు చంద్రబాబును నిండు మనసుతో దీవిస్తున్నారని చెప్పారు. అలాగే అన్న క్యాంటీన్లు పున ప్రారంభం వల్ల పేదలు తిండికి ఇబ్బంది లేకుండా అన్న క్యాంటీన్ ద్వారా ఆకలి తీర్చుకుంటున్నారని ఆయన వివరించారు. ఇదే రీతిలో మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడాన్ని మహిళా లోకం ప్రశంసిస్తుందని రమణ వివరించారు. అలాగే రేషన్ డిపోల ద్వారా రేషన్ను ప్రజలకు అందజేయడం ద్వారా రేషన్ వాహనాల దగ్గర గంటలు తరబడి నిలువు కాళ్లపై నిలబడే బాధల నుంచి కార్డుదారులను చంద్రన్న ప్రభుత్వం రక్షించిందని ఆయన వివరించారు.ఇంకా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. సీఎం చంద్రబాబును ప్రజలు కొనియాడటం చూసి సహించలేక వైసీపీ అధినేత జగన్ చేస్తున్న అర్థం పర్థం లేని కార్యక్రమాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము, భోగవల్లి నాగబాబు, రాయన రాజా తదితరులు పాల్గొని కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు

## కైకలూరులో మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం.

### సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ ఎండమావులే డిఎన్ఆర్.





**కైకలూరు జూన్ 4 (వార్తా ప్రభ)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులు, కార్యకర్తలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ మాట్లాడుతూ, కూటమి అధ్యక్షులు సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయారని, విద్యార్థులను,అక్క చెల్లెమ్మలను హామీలు ఇచ్చి మోసం చేశారని చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నీ ఎండమావులే అని మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ అన్నారు.ముందుగా కైకలూరు రైల్వే స్టేషన్ రోడ్లు గల వైయస్సార్సీపి కార్యాలయం వద్ద నుండి ఎమ్మార్వో కార్యాలయం వద్దకు వైయస్సార్సీపి కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీగా వెళ్లారు .అనంతరం ఎమ్మార్వో కు మెమోరాండంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, కలిదిండి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, మండవల్లి ఎంపీపీ మరియు నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వెన్నుపోటు గొడ్డలి వేటు జగన్మోహన్ రెడ్డి పేటెంట్ హక్కు

### రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు



**కలిదిండి జూన్ 4 (వార్తా ప్రభ)** కలిదిండి మండలం,మట్టగుంట గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా,కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ, వైసీపీ పార్టీ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినంతో చేసిన కార్యక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారని అన్నారు.గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని రంగాలను నిర్వీర్యం చేసి రాష్ట్ర అభివృద్ధి 20 సంవత్సరాల వెనక్కి నెట్టారని తెలిపారు. గత గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టి గడచిన సంవత్సర కాలంలో అనేక రకాల పరిశ్రమలను తీసుకొచ్చి రాజధాని అభివృద్ధి పోలవరం ప్రాజెక్టులను అభివృద్ధి పరుస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెన్షన్లు పెంపు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు మెగా డీఎస్సీ అమలు చేస్తూ నిర్వీర్యమైన రోడ్లను నిరంతర అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.అలాగే మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేసి మత్స్యకారులకు వేట నిషేధి కాలంలో ఇచ్చే జీవనభృతిని 20వేలుకు పెంచి 259 కోట్లు ఆర్థిక సాయం అందించారని తెలిపారు. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు మాట్లాడుతూ 203 అన్నా క్యాంటీన్ తెరిపించి పేదల ఆకలి తీరుస్తున్నారని అలాగే కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు 990 కోట్లు కేటాయించారని మరో 4500 కోట్లతో పంచాయితీ రోడ్లు మరియు వివిధ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని గోపాలకృష్ణ,మోకా రాంబాబు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు,ఒడుగు గణపతి, తిరుమాని చిన్నికృష్ణ,తిరుమల శెట్టి నాగరాజు,బొడ్డు వెంకటేశ్వరరావు,వాతాడి రాంబాబు కోపనాతిశంకర్, పొన్నాల తాతారావు,తిరుమాని వీర్రాజు.పొన్నాల తాతారావు.తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది ఎన్డీఏ పాలన అద్భుతంగా ఉంది కూటమి నాయకులు.

### ఈ ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పాంప్లెట్ రూపంలో పంచుతున్న కూటమి నాయకులు.



**కైకలూరు జూన్ 4 (వార్తా ప్రభ)** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమములు మరియు జగన్ రెడ్డి చేసిన అరాచకాలను వివరిస్తూ పాంప్లెట్ వేసి వాటిని కైకలూరు ప్రధాన సెంటర్లలో తిరుగుతా ప్రజలకు అవగాహన కల్పించడం అయినది.ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు పి జె ఎస్ మాల్యాద్రి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంటు కార్పొరేషన్ డైరెక్టర్. పోలవరపు లక్ష్మి రాణి, ఏలూరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి. కంచర్ల రామకృష్ణ,రజక సాధికారక ఏలూరు జిల్లా కార్యదర్శి.మాజీ ఎంపీటీసీ పైడిమర్రి రాధాకృష్ణ,వీరబత్తిన సుధ,బషీద్, ఉస్మాన్ గారు రసూల్ ఖాన్, అద్దేపల్లి బ్రహ్మాజీ, పి ఫణి, పి రాము,పొన్నూరు సునీల్ కె రమేష్ . గ్రంధి శ్రీనివాసరావు, కొల్లిపాకల కృష్ణ,కోప్పూరి మణికంఠ. కొల్లూరి కాశీ విశ్వనాథం. శేఖర్. మండా కిషోర్. కనిశెట్టి శ్యామ్ మొగల్లురి నాగేశ్వరావు తదితరులు పాల్గొనడం జరిగినది

## ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యంగా కృషి చేద్దాం

### సూపరింటెండెంట్ డాక్టర్ శివ ప్రసాద్ పిలుపు




**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధానమంత్రి టి బి ముక్తి భారత్ అభియాన్ లక్ష్యంగా అందరూ కృషి చేయాలని సూపరింటెండెంట్ డాక్టరు శివ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కొత్తపేట షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో టి బి వ్యాధి నియంత్రణ, నివారణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం సూపరిండెంట్ డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ... ప్రజలకు టిబి వ్యాధి యొక్క లక్షణాలు మరియు చికిత్స విధానం గురించి వివరించారు.టి బి ప్రాణాంతక వ్యాధి కాదని దాన్ని వ్యాపి చెందకుండా అవగాహన, తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, మలేరియా సిబ్బంది మరియు కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## గుర్రం మల్లేశ్వరమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన దారపనేని మిత్రబృందం



**కనిగిరి జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సట్టుమదుగు రాజకీయ సీనియర్ నాయకులు, దివంగత మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు కీర్తిశేషులు గుర్రం శేషయ్య సతీమణి గుర్రం మల్లేశ్వరమ్మకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ బుధవారం ఘనంగా నివాళులర్పించారు. కుమారులు గుర్రం రామ సుబ్బారావు, నరేంద్ర, నాగేశ్వరరావు, రమేష్, కుమార్తె, మనవరాళ్లు, మన వళ్లకు దారపనేని మనోధైర్యం కల్పించారు. విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, దేవరపు నరసింహారావు, లహరి శంకర్, తిరివీధి హరికృష్ణ, కోండ్ల సూరి బాబు, పచ్చావా వెంకటేశ్వర్లు, గుర్రం గాంధీ, గోపి , నల్లూరి శ్రీనివాసులు,చిలంకూర్ మాజీ సర్పంచ్ యరశింగు ముసలయ్య, దాదిరెడ్డిపల్లి సర్పంచ్ బద్దిపూడి శారమ్మ మార్క్, నివాళు లర్పించిన వారిలో ఉన్నారు. గుర్రం వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మల్లేశ్వరమ్మ అంతిమయాత్రలో భారీగా పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు- పంచదార్ల దుర్గాంబ



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను చూస్తుంటే మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని , ఈ నేపద్యంలో మహిళలు చ్కైతన్యవంతులు కావాలని భారత జాతీయ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ పిలునిచ్చారు. నగరంలోని దాసరి భవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం భారత జాతీయ మహిళా సమాఖ్య 71వ వార్షికోత్సవం సందర్భంగా ఆమె జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్ల కోసం మహిళలకు తాయిలాలు ప్రకటించి అధికారం చేపట్టిన తరువాత విస్మరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయడం లేదని దీనికి ఉదాహరణ ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం హామీలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇప్పటివరకు అమలు చేయలేని పరిస్థితుల్లో ఉందని అన్నారు. మహిళా దినోత్సవం అందించిన పోరాట స్ఫూర్తితో మహిళలు మరింత చ్కైతన్యవంతం కావాలని సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలకు పూర్తి హక్కులు స్వేచ్ఛ రక్షణ లను ప్రభుత్వాలు కల్పించలేక పోతున్నాయని అందుకే మహిళలు చ్కైతన్యవంతులు కావాలని అప్పుడే హక్కులు సాధించుకోగలమని అన్నారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఓర్సు భారతి,డి.సీతారావమ్మ, డి.రమణమ్మ, అండిమానీ నాగమణి, చింతాడ పార్వతి, నీలాపు భాగ్యలక్ష్మి, శాంత, జీ.రాహేలమ్మ, మణి కుమారి,రాజ్యలక్ష్మి,పద్మ, బుజ్జి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం పై వెన్నుపోటు దినం కార్యక్రమం

● విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం చేపట్టిన మాజీ మంత్రి వెలంపల్లి ● భవానీపురం వర్క్‌షాపు రోడ్డు నాగయ్య హోటల్ సెంటర్ వద్ద నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు వైసిపి శ్రేణులతో భారీ ర్యాలీ ● ఎమ్మార్వోకు వినతిపత్రం అందచేసిన మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇన్ చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ● ఇచ్చిన హామీలను అమలు చేయలేనిది కూటమి ప్రభుత్వం - మాజీ మంత్రి వెలంపల్లి ● కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క పథకం అమలు చేయలేదు ● అభివృద్ధి పేరుతో 1 లక్షా 50 వేల కోట్లు అప్పులు చేశారు ● ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారు ● అధికారంలో ఉండి టిడిపి నేతలు ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది బుద్దా వెంకన్న కు బుద్ధి లేదు కాబట్టే వినతిపత్రం ఇచ్చాడు ● వైసిపి నిరసనను అడ్డుకోవాలని అనేక కుయుక్తులు పన్నారు ● బుద్దా వెంకన్న సైకిల్ బెల్లు ల దొంగ - మాజీ మంత్రి వెలంపల్లి ● ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయలేని దిక్కుమాలిన కూటమి ప్రభుత్వం జగన్ ను విమర్శించడమా ● సుపరిపాలన మొదలై ఏడాదయిందని జనసేన సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది ● పథకాలు ఆపినందుకు టపాసులు కాల్చడం జనసేన కే చెల్లింది- మాజీ మంత్రి వెలంపల్లి








**విజయవాడ పశ్చిమ జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి:**స్థానిక 40వ డివిజన్ భవానీపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ నాగయ్య హోటల్ సెంటర్ వద్ద గల వైయస్ ఆర్ విగ్రహం వద్ద నుంచి మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం నాడు వెన్నుపోటు దినోత్సవం నిరసన ర్యాలీని నిర్వహించారు ముందుగా వైయస్ ఆర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వేలాది మంది ప్రజలు వైసిపి శ్రేణులతో పాదయాత్ర చేసుకుంటూ విద్యాధరపురంలోని పశ్చిమ ఎమ్మార్వో కార్యాలయం వద్దకు భారీ ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం పై వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.కూటమి ఏర్పడి సంవత్సరం పూర్తయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో 1 లక్ష 50 వేల కోట్లకు పైగా అప్పులు తీసుకొచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఒక్క పథకం కూడా అమలు చేయలేదని పెన్షన్ మాత్రం అమలు చేసారని ఆ పెన్షన్ లో కూడా ఎన్నో అవకతవకలు వున్నాయని ఆరోపించారు.పిల్లలకు అమ్మఒడి ఎగ్గొట్టారని, రైతులకు రైతుభరోసా ఎగ్గొట్టారని, ఫీజ్ రీయంబర్స్మెంట్ ఎగ్గొట్టారని, మహిళలకు చేయుత ఎగ్గొట్టారని ఉద్యోగం కల్పన లేదని, ఉద్యోగం లేనివారికి నిరుద్యోగ భృతి లేదని గతంలో ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి దొంగ మాటలతో దొంగ హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ఈ రోజు పరిపాలన చేసే అర్హత లేదని రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటున్నారన్నారు. ప్రజా భవన మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో జరుగుతుంటే ఇక్కడ బుద్ధిలేని బుద్దా వెంకన్న పనికి మాలిన వెంకన్న గతంలో రక్తంతో నాకు ఎమ్మెల్యే టికెట్ కావాలని ఎంపీ టికెట్ కావాలని రాసారని అయిన గాని చంద్రబాబు, లోకేష్ అతని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. బుద్దా వెంకన్న ఎదో పేరు తెచ్చుకోవాలని గొప్పలకు పోయి అధికారంలో ఉండి ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారని, అధికారంలో ఉండి అధికారంలో ఉండి ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని, బుద్దా వెంకన్న కు బుద్ది లేదు కాబట్టే వినతిపత్రం ఇచ్చాడన్నారు. వైసిపి నిరసనను అడ్డుకోవాలని అనేక కుయుక్తులు పన్నారన్నారు. పోలీస్ వారు సహకరించారని వాళ్లు చెప్పిన ప్రకారం రూట్ మ్యాప్ మార్చుకొని వాళ్ళు చెప్పిన విధంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవడం జరిగిందన్నారు. ఎండ పెరుగాలి వైసిపి నిరసన కార్యక్రమం విజయవంతం అవకూడదని అనేక కుతంత్రాలు చేసిన ప్రజలు, వైసిపి శ్రేణులందరు నడుం బిగించి వేల మంది ఈ రోజు రోడ్ మీదకు వచ్చారని చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆసిఫ్, కార్పొరేటర్లు బండి పుణ్యశీల, మండేపూడి చటర్జీ, యరడ్ల ఆంజనేయరెడ్డి, షేక్ రెహమతున్నీసా, యరడ్ల ఆంజనేయరెడ్డి, ఎండి ఇర్ఫాన్, బాపతి కోటి రెడ్డి, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, యలకల చలపతిరావు, పార్టీ డివిజన్ ఇంచార్జ్ లు తంగిళ్ల రామచంద్రరావు, నాయకులు కర్నాటి రాంబాబు, గౌస్ మొహిద్దీన్,షేక్ హయత్, గోదావరి బాబు, దాసి జయప్రకాష్ కెన్నడీ, రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు మరియు నాయకులు తోలేటి శ్రీకాంత్, బొందిలి నరేంద్ర సింగ్, బూదాల శ్రీనివాసరావు, కేసరి కృష్ణ రెడ్డి, బాజీ బాబా,నజీర్, దొడ్డా రాజశేఖర్ రెడ్డి,అబ్దుల్ ఘని చిన్నా,జిల్లా పార్టీ మరియు అనుబంధ విభాగ నాయకులు సయ్యద్ అతీక్,కేసరి సుబ్బా రెడ్డి చిన్నోడు, బండారి వెంకట్, మజ్జి శ్రీనివాసరావు,వీరబల లీల మధు, పొదిలి చంటి, పాలిమెట్ల శరత్, షేక్ మస్తాన్,తనబుద్ది చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథ రవి, మెట్ట వెంకట రెడ్డి, నియోజకవర్గ స్థాయి పార్టీ మరియు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ వాసా ఆదినారాయణ బాబు,బత్తా కిశోర్, బంక చాము, బోండా నరేష్, మాజీ డైరెక్టర్ లు దేరంగుల రమణ, కూరాకుల నాగ, మంజు భార్గవి, పార్టీ నాయకులు డిడి రెడ్డి, పెద్ది సత్య సాయి బాబు, శరగడ శంకర్ రెడ్డి, వెన్నల రజని, పిళ్ల సూరిబాబు జగ్గు, తుపాకుల గురుమూర్తి రెడ్డి, గురుమూర్తి మహేష్, బొమ్ము మధు, గ్రంధి రమేష్ కార్యకర్తలు, తదితరులు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకల్లో అందరూ భాగస్వాములు కండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. బుధవారం ఉదయం శతాధిపతులతో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్ల పై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో జూన్ 5, 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ లో మూడు నియోజకవర్గాల్లో జరిగే అవగాహన, మొక్కలు నాటే కార్యక్రమాల పై అధికారులతో సమక్షించారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన అంశం ప్లాస్టిక్ నిర్మూలన అని, దానికనుగుణంగా ప్రజల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రజలకు క్లాత్ బ్యాగులు ఇవ్వాలని, ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలు గురించి వారికి తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ సేకరణ కొరకు “ ఫ్యాబ్రిక్ ఇన్ - ప్లాస్టిక్ అవుట్” స్టాల్స్ ని ఏర్పాటు చేయాలని, అధికారులను ఆదేశించగా, అధికారులు 7 ప్రదేశాలలో ఏర్పాటు చేస్తున్నారని, శ్రీ కనకదుర్గమ్మ గుడి, పూల మార్కెట్, కాలేశ్వర రావు మార్కెట్, విజయవాడ నగరం పాలక సంస్థ ప్రధాన కార్యాలయం, కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్, సాంబమూర్తి రోడ్ రైతు బజార్, పటమట రైతు బజార్ వద్దా స్టాల్స్ ని ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి గుడ్డ సంచులను ప్రజలకు అందిస్తారని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం లో హెచ్ బి కాలనీ కరెంట్ ఆఫీస్, పాయికాపురం చెరువు మరియు లయోలా కాలేజ్ రోడ్డు వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు విస్తృతంగా చైతన్య పరిచే విధంగా ఏర్పాటు చేస్తున్నారని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొని ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయులు యోగ ఆసనాలు



**పెనుగంచిప్రోలు, జూన్ 4( వార్త ప్రభ)** ప్రభుత్వ విద్యశాఖ ఉత్తర్వుల ప్రకారం మండలం లోని అన్ని యాజమాన్య పాఠశాల ల సగం మంది ఉపాధ్యాయులకు బుధవారం జెడ్ పీ హెచ్ బాలురపెనుగంచిప్రోలు పాఠశాల నందు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమం లో యోగ ఆసనాలు,ప్రాణాయామం, ధ్యానం గురించి వివరించడమైనది. ఉపాధ్యాయలచే ఆసనాలు వేయించడమైనది.ఈ శిక్షణ అనంతరం ప్రతి పాఠశాలలలో విద్యార్థులకు యోగ నేర్పించడం తో పాటు “ జూన్ 21-2025 న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం” రోజు అందరూ విద్యార్థులు పాల్గొనే ప్రణాళిక తయారు చేయాలని,అందరూ ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని తెలినారు. ఈ శిక్షణా కార్యక్రమం లో ఎం ఈ ఓ. డి.రవీందర్,పీడీ లు రమణ,బాబు ప్రసాద్,పెట్ మోహన లక్ష్మీ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీ ఆర్ పీ లు మొత్తం 55 మంది పాల్గొన్నారు. మిగిలిన సగం మంది ఉపాధ్యాయులు గురువారం న ఉదయం 9-11 గంటల వరకు జరిగే శిక్షణ తరగతులకు, అనుకూలంగా ఉండే డ్రస్సు లలో హాజరు కావాలన్నారు.ఈ రోజు సుబ్రహ్మణ్య స్వామి ఉపాధ్యాయులు ఆసనాలు వేయించారు.సౌజన్య శ్రీ ఆసనాలు ప్రాణాయామం, ధ్యానం వలన కలిగే లాభాల గురించి వివరించారు.

# కథ లాంటి నిజం.

● కర్కశంగా,పాశవికంగా దాడి ● కడుపున పుట్టిన బిడ్డలే కాలయముడు ● చాకచక్యంగా ఛేదించిన పోలీసులు.







**మచిలీపట్నం జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం కాలేఖాన్ పేటలో పనులు ముగించుకొని భోజనం చేసిన అనంతరం భర్త ,భార్య ,ఇద్దరు పిల్లలు టీవీ చూసుకుంటూ ఆనందంగా గడిపారు. అర్ధరాత్రి సమయం కావడంతో భర్త ప్రసాద్ భార్య, పిల్లలను నిద్ర పోవాలని కోరాడు.తరువాత తాను కూడా నిద్రపోయాడు. తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో భర్తను చూసేసరికి రక్తపు మడుగులో పడి కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. భార్య ఉషారాణి ప్రభుత్వ ఆసుపత్రి లో స్పృహ లేకుండా చికిత్స పొందుతుంది. చుట్టూ ఉన్న వారికి ఆ రాత్రి ఎంజరిగింది? అనేది అర్థంకాలేదు. బహుశా చుట్టుపక్కల వాళ్ళందరూ నిద్ర పోవడంతో అక్కడ జరిగింది వినిపించ లేదు అని సర్దిచెప్పుకున్నారు. కుటుంబ సభ్యులు భార్యను స్పృహ వచ్చాక ఆరా తీశారు. భార్య శోభారాణి తెల్లవారుజామున 3 గంటల సమయంలో పెద్ద పెద్ద గా తలుపులు బాదుతుంటే తలుపులు తీసిన భర్త పై నలుగురు వ్యక్తులు ముఖానికి మాస్క్ లు ధరించి రాడ్లు, కత్తులతో దాడి చేశారని భర్త తలపై కొట్టి చంపడానికి ప్రయత్నించారని, అడ్డు వెళ్లిన తనపై కూడా దాడికి పాల్పడ్డారని భార్య ఉషారాణి, ఇద్దరు పిల్లలు జరిగింది తెలిపారు. చంపడానికి వచ్చింది దొంగల, రౌడీల, శత్రువుల అని ఆలోచనలో పడ్డారు బంధువులు. స్థానికులలో భయాందోళన మొదలైంది.చావు బతికుల మధ్య ఊగిసలాడుతున్న భర్త ను చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికు తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ రిఫరల్ చేశారు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కేసుని ఛేదించారు. సినిమా రచయితలు సైతం వ్రాయలేని ఒక్క కట్టు కథగా నిర్ధారించారు.నలుగురు వ్యక్తులు మాస్క్ లు ధరించి కత్తులు, రాడ్డు తో దాడి చేశారని ఇచ్చిన భార్య ఫిర్యాదును అవాస్తమని తేల్చారు. ఇది భర్తను హతమార్చడానికి భార్య , ఇద్దరు కన్న పిల్లలు పక్క ప్రణాళిక బద్దంగా వేసిన ఫ్రీ ప్లాన్ హత్య యత్నం గా నిర్ధారించారు. ఈ కేసు కు సంబంధించన విచారణ లో పోలీసులకు నిగ్రంత పోయే నిజాలు తెలిశాయి. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం సాయి ప్రసాద్, ఉషారాణి అనే దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా కాలే ఖాన్ పేటలో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తలు చుట్టుపక్కన వాళ్లతో సన్నిహితంగా ఉంటూ ఎటువంటి ఘర్షణలు లేకుండా ఆనందంగా జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె సంతానం. కుమారుడు బిటెక్ పూర్తి చేయగా కుమార్తె ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువును కొనసాగిస్తుంది. పాలవ్యాపారం చేసుకుంటూ ఆనందంగా ఉండే వీరి జీవితంలో రాత్రికి రాత్రే హఠాత్తుగా కొన్ని పరిణామాలు ఎదురయ్యాయి. భార్య ఉషారాణి భర్తతో ఆనందంగా ఉండాలని కోరిక ఉంది. అయితే భర్త సాయి ప్రసాద్ గతంలో జరిగిన సంఘటలతో సూటి పోటి మాటలతో దెప్పిపోడుస్తు భార్యను చీటికిమాటికి వేధిస్తున్నాడు,ఈ విషయాన్ని పిల్లలతో చెప్పుకుంటూ కన్నీటి పర్యంతమవుతూ ఉండేది. కాగా పిల్లలు తల్లితో ఉన్నంత సన్నిహితంగా తండ్రితో ఉండేవారు కాదు. తన తల్లిని చీటికిమాటికి వేధిస్తున్నాడని తండ్రిపై కోపం పెంచుకున్నారు. తల్లి , సాయి ప్రసాద్ మాటలతో చిత్రహింసలు పడలేక ఇద్దరు పిల్లలతో కలిసి సాయి ప్రసాద్ ను హతమార్చాలని పక్క పథకం రచించింది. మే 31వ తేదీ పనులన్నీ ముగించుకొని నిద్ర పోతున్న సాయి ప్రసాద్ ను హతమార్చడానికి రచించిన పథకం ను అమలు చేసింది. గాఢ నిద్రలో ఉన్న సాయి ప్రసాద్ చేతులను, కాళ్ళను మంచానికి కట్టేసి ముఖంపై దిండు వేసి ఊపిరాడకుండా చంపడానికి ప్రయత్నించారు. సాయిప్రసాద్ స్పృహ కోల్పోవడంతో చనిపోయాడనుకొని భ్రమపడి దేహాన్ని ఇంటి ఆవరణంలో ఉన్న బావిలో పడేశారు. భర్తకు స్పృహ రావటంతో కేకలు వేశాడు. కేకలు చుట్టుపక్కల వారికి వినిపిస్తాయని భయపడి బావిలో ఉన్న భర్త పై భార్య, బిడ్డలు పెద్ద బండ రాళ్లతో దాడి చేశారు. సాయి ప్రసాద్ కు ఏమి కాకపోవడంతో ఇలా కాదనుకున్న కుటుంబ సభ్యులు పైకి రావడానికి బావిలోనికి నిచ్చేన వేశారు. పైకి వచ్చిన ప్రసాద్ ను భార్య పక్కనే ఉన్న గునపంతో తలపై గట్టిగా మోదింది. అంతేకాకుండా తన మనస్సులో భర్త పై పెంచుకున్న ద్వేషంతో తల పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడి కసిని తీర్చుకుంది. దీనికి తోడు కన్నకొడుకు తండ్రి పై గుణపంతో దాడి చేశాడు. స్పృహ కోల్పోయిన ప్రసాద్ మళ్లీ బతుకుతాడేమో అనే భయంతో చిన్నతనం లో తండ్రి చెయ్యి పట్టుకుని నడిచిన (ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మైనర్) కూతురు అదే చేయిని కత్తి తో అతి కిరాతకంగా, పాసవికంగా మణికట్టు వద్ద కోసి చంపడానికి ప్రయత్నించింది. సాయి ప్రసాద్ పూర్తిగా స్పృహ కోల్పోవడంతో మరణించాడని భ్రమించి భార్య అనుమానం రాకుండా బంధువులకు ఫోన్ చేసింది. పక్క ప్రణాళిక ప్రకారం తల్లి,పిల్లలు సినిమా రచన తరహాలో ఒక కట్టు కథ చెప్పారు. దాని ప్రకారం బంధువులకు పోలీసులకు అనుమానం రాకుండా నమ్మించారు. తల్లి, పిల్లలు పొంతన లేని సమాధానం చెప్పడంతో పోలీసులకు మొదటి నుండి అనుమానం గానే ఉంది. చుట్టుపక్కల అన్ని సిసి కెమెరాలు పర్యవేచించిన రాత్రి సమయంలో ఎవ్వరు వారి ఇంటి వైపు వచ్చిన దాఖలాలు పోలీసులకు కనిపించలేదు. అయితే చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం స్పృహలోకి వచ్చిన సాయి ప్రసాద్ జరిగిన ఉదాంతాన్ని పోలీసులకు వివరించాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు తల్లి ఉషారాణి, కుమారుడు ,కుమార్తెను అరెస్ట్ చేశారు. నిందితులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టగా జూన్ 16 వరకు రిమాండ్ విధించారు. కుమార్తె మైనర్ కావడంతో విశాఖపట్నం జువైనల్ కు తరలించారు. కట్టుకున్న భార్య కన్న పిల్లలే తండ్రిని హతమార్చాలని చూడటం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది. భార్య ,పిల్లలు ఇంతటి దారుణానికి పాల్పడ్డారని సాయి ప్రసాద్ ఊహించలేకపోయాడు. తన శరీరానికి ఐన గాయాలు కంటే మనస్సు కు ఐన గాయానికే ఎక్కువగా కుమిలిపోతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## ఆగిరిపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా వేణు



**ఆగిరిపల్లి, జూన్ 04,(వార్త ప్రభ )**ఆగిరిపల్లి మండల టిడిపి అధ్యక్షుడిగా నక్కన బొయిన వేణు ఎంపిక చేసినట్లు టిడిపి కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు తో నూజివీడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార మంత్రివర్యులు కొలుసు పార్థసారథి నాయకత్వంలో టిడిపి పార్టీని ని బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మంత్రివర్యులు కొలుసు పార్థసారథి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## అభివృద్ధి పథంలో దూసుకెళు_న్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**బిజెపి నాయకులు వడ్లాని మాధవరావు**



**విజయవాడ పశ్చిమ, జూన్ 4: (వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు అభివృద్ధిలో డబుల్ ఇంజన్ సర్కార్లుగా దూసుకు వెళ్తున్నాయని బిజెపి నగర నాయకులు వడ్లాని మాధవరావు కొనియాడారు. బుధవారం వన్ టౌన్ లోనీ తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమికి ప్రజలు అధికారం ఇచ్చి నేటితో ఏడాది పూర్తయిందని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ,ఇదే తరహాలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా ప్రజాహిత పరిపాలన చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో పాకిస్తాన్ పై జరిగిన యుద్ధంలో భారతదేశం ఘనవిజయం సాధించిన ప్రధాని మోడీ పట్ల భారతదేశ ప్రజల్లోఎంతో విశ్వాసం కనబడుతోందని మాధవరావు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజన్ సర్కార్ గా వ్యవహరిస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని మాధవరావు చెప్పారు. విజయవాడ పశ్చిమ బిజెపి శాసనసభ్యులు వై .సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాజీవనంలో మమేకం కావాలని మాధవరావు ఆకాంక్షించారు.

## సుజనా చౌదరి ఔదార్యం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో 47 వ డివిజన్ కే ఎల్ రావు నగర్ లో మంగళవారం అనారోగ్యంతో మరణించిన త్రిపురాని రమణమ్మ(60) కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి వారి కూతురు మైసమ్మను పరామర్శించారు. నిరుపేద అయినటువంటి రవణమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని మాజీ కార్పొరేటర్ నాగోతి రామారావు సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే తమ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రూ 5000 వేల నగదును అందజేశారు. నిరుపేదలకు ఎన్డీఏ కూటమి అండగా ఉంటుందని భరోసానిచ్చారు .ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే సుజనా కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి నేతలు మురికిపూడి కోటేశ్వరరావు, కట్టా సాంబయ్య, వాంద్రసి బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువతకి తోడుగా హ్యాంస్టార్

**ఎలుక పెంపకం ఓ కొత్త తరహా ఆలోచన**



**మచిలీపట్నం జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం బస్టాండ్ సెంటర్ జ్యూస్ పాయింట్ కు వచ్చిన ఇద్దరు యువతులు. తనతో పాటు ఒక చిట్టి తెల్ల ఎలుకను తీసుకు వచ్చారు. మొదట అది అందరూ బొమ్మ రూపంలో ఉన్న ఎలుక కి చైన్ అనుకున్నారు. ఆ యువతులు రెండు జ్యూస్ లు ఆర్డర్ ఇచ్చి జ్యూస్ తో పాటు ఒక కాళీ గ్లాస్ తీసుకున్నారు. కొంచెం జ్యూస్ ను ఆ ఖాళీ గ్లాసులో పోసి యువతి చేతిలో ఉన్న చిట్టి బొమ్మ ఎలుకకు తాగిస్తున్నారు. అక్కడ వారందరికీ ఆ సంఘటన విస్మయ పరిచింది. బొమ్మ ఎలుకకు జ్యూస్ తాగించడం ఏంటి అని వాళ్ళ మనస్సులో ఒక ప్రశ్న తలెత్తింది. ఆ యువతి చేతిలో ఉన్న చిట్టి తెల్ల ఎలుక బొమ్మ ? లేక నిజామా అని దానిని తర్కించి చూడగా బొమ్మ కాదు అది నిజమైన తెల్ల చిట్టి ఎలుక అని గ్రహించి అక్కడ వారందరూ ఆశ్చర్యంగా చూశారు. దీనిని హ్యాంస్టార్ (ఎలుక) అని అంటారు. ఈ చిట్టి తెల్ల ఎలుక ఆ యువతి చేతులలో తల ,మెడ, భుజాలపై ఎక్కుతూ ఆటలాడుకుంటుంది. ఆ ఎలుక ఆటలు ఆ యువతిని కితకితలు పెడుతూ నవ్విస్తోంది. ఆ చిట్టి తెల్ల ఎలుక ఇష్టంగా తినే జ్యూస్, ఫ్రూట్స్ ,వెజిటేబుల్స్ ను ఆహారంగా పెడుతుంది. ఈడేపల్లి కు చెందిన యువతి ఓ చిట్టి తెల్ల ఎలుకకు ఫ్రూట్ జ్యూస్ తాగిస్తున్న దృశ్యం విలేకరి కెమెరాకు చిక్కింది.వివరాల్లోకి వెళితే ఈడేపల్లి కు చెందిన మణిబాబు దంపతులకు అంజలి ఏకైక కుమార్తె . అంజలి బిటెక్ చదువు నిమిత్తం తమిళనాడు కు వెళ్ళింది. చిన్నతనం నుండి మొక్కలు పెంపకం ,చిన్న జంతువులను పెంచడం హాబీ గా ఎంచుకుంది. జంతువులను పెంచడంలో ఒక కొత్త తరహా ఆలోచన తో యువతి చిట్టి తెల్ల ఎలుకను పెంచుకుంటుంది. హాస్టల్లో తను ఒంటరిగా ఖాళీగా ఉన్న సమయంలో సరదా, టైం పాస్ కోసం తను ఒక చిట్టి ఎలుకను పెంచుకుంటుంది. ఈ తెల్ల చిట్టి ఎలుక వయస్సు 4 నెలలు. ఎలుక సంవత్సరం అయినా అంతే చిన్న ఉండటం దీని ప్రత్యేకత. కళాశాల నుండి హాస్టల్ కి వచ్చిన అనంతరం దాని ఆలనా ,పాలను చూసుకుంటూ యువతి ఆనందంగా ఉంటుంది. కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో చదువులు కోసం వెళ్లిన యువతి తన అమ్మానాన్న తమిళనాడు కు వచ్చినప్పుడు చెన్నైలో ఎలుకను కొనుగోలు చేసి(యువతికి ఎలుక ఇష్టమని గ్రహించిన తల్లిదండ్రులు) ఆ యువతి కు ఇచ్చారు. తల్లిదండ్రులు ఇచ్చిన గిఫ్ట్ చిట్టి ఎలుకను సరదాగా పెంచుకున్నట్లు తెలిపింది.యువతి, యువకులు ఖాళీ సమయం దొరికితే టిక్ టాక్ అని వాట్సాప్ , ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ అని సోషల్ మీడియాకు అతుక్కుపోయే బిజీ ప్రపంచంలో స్వల్ప ఆయు జీవుల పట్ల ఉన్న ప్రేమ, దయాగుణం మృదు స్వభావం కలిగిన యువతులు మనకు నేటికి ఈ యువతీ రూపంలో కనిపిస్తున్నారు. బందరు కు చెందిన ఈ యువతీలో ఎలుకను పెంచుకునే ఈ కొత్త తరహా ఆలోచనను తల్లిదండ్రులతో పాటు స్థానికులకు కొంచెం విచిత్రంగా ఉన్నప్పటికీ హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రాబోయే 30 ఏళ్లు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తుంది

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ● జనసేన ఆధ్వర్యంలో సుపరిపాలన మొదలై ఏడాది-పీడ విరగడై ఏడాది కార్యక్రమం ● ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి నాదెండ్ల, ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె ● పీడ విరగడై ఏడాది అయింది రాష్ట్రమంతా పండుగ వాతావరణం ● ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన మొదలై సంవత్సరం పూర్తి ● వెన్నుపోటుకి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే జగన్





**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో దుర్మార్గ రాక్షస పాలన నుంచి విముక్తి పొంది...ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి అయింది. రాబోయే ముప్పై ఏళ్లు ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నరకాసుర వధ జరిగి ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.రాష్ట్రంలో ఆరాచక పాలన సాగించిన వైసిపి మూకలను రాష్ట్ర ప్రజలు తరిమివేసి ఏడాది పూర్తి కావటం పాటు,,ఎన్డీయే కూటమి ప్రభుత్వం సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్క్రూ బ్రిడ్జి ఇస్కాన్ టెంపుల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సుపరి పాలన మొదలై ఏడాది కార్యక్రమానికి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో పాటు ఎంపి కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. రాష్ట్రాభివృద్ధి, ఎన్టీయే కూటమి ఐక్యమతం తెలిసే విధంగా ముగ్గులు వేసిన మహిళలను అభినందించార. అలాగే చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాన్ని ఆసక్తి తిలకించారు. సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి అయిన సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి అయిన సందర్భంగా మొట్టమొదటిగా జనసేన ఏర్పాటు కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా వుందన్నారు. ఇది ఎన్డీయే కూటమి నేత ఐక్యమత్యానికి నిదర్శమన్నారు. ప్రజలు గంజాయి, డ్రగ్స్, వంచన, దగా చేసే పాలన నుంచి విముక్తి పొందారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ , ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశంలో రాష్ట్రంలో సుపరిపాలన అందటంతో ప్రజలందరూ ఆనందంలో వున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు రాష్ట్రాన్ని అభివృద్ది బాటలో నడిపే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగన్ వెన్నుపోటుకి కేరాఫ్ అడ్రస్‌గత ఏడాది ఇదే రోజు రాష్ట్రంలో ప్రజలందరూ కలిసి నరకారసుర పాలనకి ఓటు అనే ఆయుధంతో ముగింపు పలికారని ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. ఆస్థి కోసం, పదువుల కోసం సొంత తల్లి, చెల్లి కి వెన్నుపోటు పొడిచిన ఎమ్మెల్యే జగన్ వెన్నుపోటుకి కేరాఫ్ అడ్రస్ అన్నారు. అధికారం కోసం సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య చేయించిన జగన్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

**జగన్ కి జైలు జీవితం ఖాయం** మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో తెనాలి నియోజకవర్గం ప్రశాంతం వుంటే రౌడీ షీటర్లను పలకరించటానికి వెళ్లిన ఎమ్మెల్యే జగన్ కి సిగ్గుందా అంటూ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నించారు. అధికారం కోల్పోయిన తర్వాత గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లను ప్రోత్సహించాలనుకుంటున్నావా అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ హయంలోనే ఆ రౌడీ షీటర్ల పై పది పదిహేను కేసులు నమోదు అయ్యాయన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్యే జగన్ జైలుకి వెళ్లటం ఖాయమన్నారు. మరోసారి జైలు జీవితాన్ని జగన్ రుచిచూస్తాడని ఎంపీ కేశినేని శివనాథ్ మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజల ఆనందంలో భాగం కావాలని జనసేన ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ముగ్గుల పోటీల్లో రాష్ట్రాభివృద్ధి ఎన్డీయే కూటమి ఐక్యమత్యాన్ని తెలిపే విధంగా ముగ్గులు మహిళలు వేయటం చాలా సంతోషంగా వుందని హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే రోజు రాష్ట్ర ప్రజలు ఒక అద్భుతమైన తీర్పు కూటమి ప్రభుత్వానికి ఇచ్చారన్నారు.ఎవరు ఎన్ని ప్రలోభాలు , ఇబ్బందులకు గురి చేసినా దేశానికి ప్రధానమంత్రి మోదీ నాయకత్వం, రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వం అవసరమని గ్రహించి గంటలు తరబడి క్యూ లైన్ లో నిలబడి అద్భుతమైన తీర్పు అందించి దుర్మార్గ పాలనకు అంతం పలికారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు , అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, శాలివాహన కుమ్మరి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ , 16 డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక, డివిజన్ అధ్యక్షుడు రత్నం రమేష్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, టిడిపి రాష్ట్ర నాయకులు గన్నే ప్రసాద్ (అన్న) , ఏపీఐఐసీ డైరెక్టర్ మండల రాజేష్, జనసేన నాయకులు హరిప్రసాద్ లతో పాటు బిజెపి నాయకులు, ఎన్డీయే కూటమి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ పిలుపు మేరకు రాష్ట్రంలో దీపావళి పండుగ

● రాష్టంలో నరకాసుర చెర విముక్తికి నేడే నిజమైన దీపావళి పండుగ ● కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్లో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహణ ● నరకాసురిని వద పేరుతో జగన్ దిష్టి బొమ్మ ఊరేగింపు ● జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్




**విజయవాడ పశ్చిమ జూన్ 4 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై నేటికీ సంవత్సరమైందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ అన్నారు. విజయవాడ కాలేశ్వర మార్కెట్ సెంటర్ వద్ద జనసేన పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ నేతృత్వంలో కూటమి



నాయకులు భారీగా టపకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. మాజీ సీఎం జగన్ రెడ్డి పాలనలో ప్రజలతో పాటు అధికారులు కూడా చాలా ఇబ్బందులు పట్టారని అన్నారు. జగన్ హయంలో పనిచేసిన అధికారులు కొంతమంది అవినీతికి పాల్పడి నేడు జైలులో తమ యొక్క జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొంపల్లి అరుణ్ కుమార్, కొండవీటి ఈశ్వరరావు, సమతం సత్తిబాబు, మంటాడ విజయ్ కుమార్, రాజా నాయుడు, గన్ను శంకర్, ముద్రబోయిన దేవిక, తమ్మిన లీల గంగాధర్, గంజి పవన్ కుమార్, ఏలూరు సాయి శరత్, మారేపల్లి శ్యామ్, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, గుండాల నాని, వాసు తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానం కు 10 వేలు, గోసంరక్షణ 20 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు, జూన్ 4( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో ని శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు కృష్ణాజిల్లా ఘంటసాల మండలం గంటసా ల గ్రామానికి చెందిన దోనేపూడి వెంకట బాల కోటేశ్వరరావు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,000 రూపాయలు మరియు వారి తల్లిదండ్రులు రాజేశ్వరరావు రజనీకుమారి పేరుపై గో సంరక్షణకు 15,000 రూపాయలు మరియు మరియు ఘంటసాల గ్రామానికి చెందిన వేమూరి అరవింద్ నిహారిక దంపతులు గో సంరక్షణకు 5000 రూపాయలు విరాళములు డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి హెచ్ వి ఎన్ఎస్ కిషోర్ కుమార్ కి బుధవారం అందజేశారు,వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు..

### సంవత్సర కాలంలో గన్నవరం అభివృద్ధికి విశేష కృషి చేశా
### శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సంతృప్తి



**గన్నవరం జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి**గన్నవరం ఎమ్మెల్యేగా యార్లగడ్డ వెంకట్రావ్ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆయన అభిమానులు కరపత్రాలు ముద్రించి విడుదల చేశారు. గన్నవరం ఎమ్మెల్యేగా వెంకటరావు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ కరపత్రంలో వివరించారు. నియోజకవర్గంలోని పోలవరం కాలువ పరివాహక ప్రాంతంలో రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు రూ 1.25 కోట్ల సొంత నిధులతో ఉన్న మోటార్లను కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. అరాచకాలు అక్రమాలకు నిలయమైన గన్నవరం నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచేందుకు కృషి చేస్తానన్న యార్లగడ్డ ఆదిశగా చేస్తున్న ప్రయత్నాలను కరపత్రంలో సోదాహరణంగా వివరించారు. గన్నవరం దశ దిశ మార్చేందుకు యార్లగడ్డ చేస్తున్న కృషిని ఈ కరపత్రంలో వివరించడంతోపాటు నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పారిశ్రామిక అభివృద్ధికి యార్లగడ్డ చేస్తున్న శ్రమను ఇందులో పొందుపరిచారు. మల్లవల్లి పారిశ్రామిక వరకు పున్నర్ వైభవం తీసుకొచ్చేందుకు యార్లగడ్డ పడుతున్న తపనను ఈ కరపత్రంలో ముద్రించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీసీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ,, నూలు నరసింహారావు, కోనేరు సందీప్ లు కరపత్రాలను యార్లగడ్డ కు అందజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పెంపు జరిగితే బాధితులకు మరింత ఆర్థిక వెసలుబాటు

### ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రయత్నిస్తా - శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 4 (వార్తాప్రభ):**హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్ పేట కి చెందిన లికియా బేగం కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.32,000/- ముప్పై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి,కరుణాకర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 7సీస్ నుంచి 3 కొత్త గేములు

● క్రికెట్, గుర్రపు స్వారీ మరియు కేక్ మ్యాచ్ గేమ్‌లను ప్రారంభించింది ● ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్ www.onlinerealgames.com పునఃప్రారంభించబడింది ● స్నేహపూర్వక అనుభవాన్ని అందించడానికి ప్రత్యేక వేదిక ● 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.ఎం.శంకర్




**హైదరాబాద్:జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ కారణంగా, 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ తన సైట్ www.onlinerealgames.comలో వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, హార్స్ వరల్డ్ రైడ్, కేక్ మ్యాచ్, పజిల్ సార్ట్ గేమ్ అనే మూడు కొత్త గేమ్‌లను తిరిగి ప్రారంభించింది. వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, హార్స్ వరల్డ్ రైడ్, కేక్ మ్యాచ్: పజిల్ సార్ట్ గేమ్ అనేవి ఆడటానికి ఉచిత గేమ్‌లు, ఇప్పుడు ప్లే స్టోర్, యాప్ స్టోర్ మరియు ఇండస్ యాప్‌స్టోర్‌తో సహా ప్రముఖ మొబైల్ ప్లాట్‌ఫామ్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి, ఆవిష్కరణ, సృజనాత్మకతతో నిండిన భారతీయ గేమింగ్ ప్రపంచాన్ని ప్రదర్శించడం మరియు పరికరాల్లో ఆటగాళ్లకు అధిక-నాణ్యత గేమింగ్ అనుభవాన్ని అందించడం దీని లక్ష్యం. ఈ గేమ్‌లు ఉత్తమ మొబైల్-ఆప్టిమైజ్ చేయబడిన గ్రాఫిక్స్, నియంత్రణలు, లీగ్‌లు, అన్వేషణలు, ఈవెంట్‌లు మరియు మరిన్నింటిని అందిస్తాయి, మంచి పురోగతి-ఆధారిత వ్యవస్థలతో. ఇవి గేమర్‌లను గేమ్‌తో మరింత కనెక్ట్ చేస్తాయి మరియు నిమగ్నం చేస్తాయి. ఈ ఫీచర్లు మొత్తం గేమింగ్ అనుభవానికి మరింత విలువను జోడిస్తాయి మరియు లీనమయ్యే వాతావరణాలతో పాటు. ప్రస్తుత గేమింగ్ మార్కెట్‌లో ఇవి పెద్ద గేమ్ ఛేంజర్‌లు. వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, క్యాజువల్ ఫ్రీ-టు-ప్లే మొబైల్ క్రికెట్ గేమ్, క్రికెట్ అభిమానులకు ఉత్తేజకరమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ డైనమిక్ గేమ్‌లో క్యాజువల్ ప్లేయర్‌లు మరియు క్రికెట్ ఔత్సాహికులు ఇద్దరినీ ఆకర్షించేలా రూపొందించబడిన ఆకర్షణీయమైన గేమ్‌ప్లే ఫీచర్‌లు ఉన్నాయి. వివిధ గేమ్ మోడ్‌లు: వివిధ దేశాలకు ప్రాతినిధ్యం వహించే టోర్నమెంట్‌లు, క్విక్ మ్యాచ్‌లు మరియు లీగ్‌లు ఉన్నాయి. మొబైల్ గేమింగ్ యొక్క వేగవంతమైన ప్రపంచ విస్తరణతో, ముఖ్యంగా భారతదేశంలో క్రికెట్ యొక్క విస్తృత ప్రజాదరణతో, ఈ గేమ్ బలమైన మార్కెట్ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. మొబైల్ గేమింగ్ పరిశ్రమ గణనీయమైన ఆదాయ వృద్ధికి మరియు విస్తృత వినియోగదారుల నిశ్చితార్థానికి సిద్ధంగా ఉండటంతో, పెద్ద ఉత్సాహభరితమైన క్రికెట్ అభిమానులతో గేమ్ యొక్క అమరిక వాణిజ్య విజయం మరియు దీర్ఘకాలిక వినియోగదారు నిలుపుదలకు బాగా సరిపోతుంది. హార్స్ వరల్డ్ రైడ్, ఫ్రీ-టు-ప్లే క్యాజువల్ మొబైల్ గేమ్, సరళమైన, ఆనందించే గేమ్‌ప్లేతో ప్రత్యేకమైన ప్లేయర్ అనుభవాన్ని అందించడం ద్వారా గణనీయమైన మార్కెట్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గేమ్ దాని లీనమయ్యే ఓపెన్ వరల్డ్ గేమ్‌ప్లేతో గుర్రపు ఔత్సాహికులను మరియు సాధారణ ఆటగాళ్లను ఆకట్టుకుంటుంది.గేమర్‌ల కోసం విస్తృత శ్రేణి గేమ్‌లతో వినియోగదారు-స్నేహపూర్వక అనుభవాన్ని అందించడానికి ఒక ప్రత్యేకమైన ప్లాట్‌ఫామ్‌ను రూపొందించడానికి అత్యంత ప్రజాదరణ పొందిన ఫ్రీ-టు-ప్లే క్యాజువల్ గేమింగ్ వెబ్‌సైట్ www.onlinerealgames.com తిరిగి ప్రారంభించబడిందని 7Seas ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ ఎం శంకర్ అన్నారు. అవార్డు గెలుచుకున్న ఫ్రీ-టు-ప్లే ఆన్‌లైన్ గేమింగ్ పోర్టల్ www.onlinerealgames.com PC మరియు మొబైల్ పరికరాల్లో అందుబాటులో ఉన్న 150o కంటే ఎక్కువ వెబ్ ఆధారిత గేమ్‌ల సేకరణను అందిస్తుంది. సంవత్సరం చివరి నాటికి దాని గేమ్ లైబ్రరీని రెట్టింపు చేయాలనే ప్రణాళికలతో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గేమర్‌లకు మరింత గొప్ప అనుభవాన్ని అందించడానికి ప్లాట్‌ఫామ్ సిద్ధంగా ఉంది.

## అమూల్యమైనవి అక్షరాలు




అక్షరాల వెలుగులోన
అజ్ఞానం తొలగుతుంది
ఆశ్రిస్తే గుండెలోన
ఆనందం మిగులుతుంది
నేర్చుకున్న అక్షరాలు
మార్చునోయి!తలరాతలు
సుఖపడును జీవితాలు
అగునోయి! కాగడాలు
బలమైనవి అక్షరాలు
అవి రక్షణ కవచాలు
అవినీతిని ప్రశ్నించే
బహు గొప్ప ఆయుధాలు
అక్షరాలు లేకుంటే
వెలుగెక్కడ జీవితాన
అజ్ఞానం పోకుంటే
మోదమెక్కడ హృదయన

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

## వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ అందజేసిన పుప్పాల



**కృత్తివెన్ను జూన్ 4 వార్తా ప్రభ ప్రతినిధి** వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ అందజేయాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి, కృష్ణాజిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, బుధవారం నాడు నీలిపూడి మునిపెడ గ్రామాలలోని వృద్ధులకు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులను పంపిణీ చేశారు.

## శ్రీ తిరుపతమ్మ ఆలయ అధికారులు, స్థానిక పోలీసుల వల్ల ఇబ్బంది పడుతున్న తిరుపతమ్మ భక్తులు -మాజీ ఎం.పి.పి. వేగినేటి



**పెనుగంచిప్రోలు, జూన్ 4( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య స్వామి సమేత తిరుపతమ్మ అమ్మ వారి గుడికి తెలుగు రెండు రాష్ట్రాల నుండి నిత్యం వేల సంఖ్యల్లో భక్తులు పెనుగంచిప్రోలు వస్తుంటారని కానీ భక్తుల కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం లో అధికారులు తగు చర్యలు తీసుకోవడం లేదని మాజీ ఎంపిపి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేగినేటి గోపాల కృష్ణ మూర్తి అన్నారు. బుధవారం ఆయన గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోకి శుక్రవారం, ఆదివారం అమ్మ వారి గుడ్డికి వెలసంఖ్యలో వాహనాలు వస్తున్నాయనీ, పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందనీ భక్తులు గుడ్డికి కాలినడక నడిచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెరువు కట్ట వద్ద సోబాయి గుడెం రోడ్డు నుండి మైత్రి రోడ్డు ఏర్పాటు చేశారనీ, అదే రోడ్డు దేవస్థానం వారు అమ్మ వారి కళ్యాణ మండపం వరకు రోడ్డు ఏర్పాటు చేశారన్నారు. అక్కడ నుండి మున్నేరు కాజ్వే వరకు ముందు రోడ్డు ఏర్పాటు చేసి తరువాత కర్ర కట్ట ఏర్పాటు చేయాలని, కానీ ఆలయ అధికారులు దేవస్థానం కు వచ్చే డబ్బులు వృధా గా ఖర్చు చేస్తున్నారని అన్నారు. కాజ్వే వరకు రోడ్డు ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అన్నారు. భక్తులకు ఉపయోగ పడే పనులు ఆలయ అధికారులు చేయడం లేదని వృధా గా సత్రం సెంటర్ లో లక్షలు ఖర్చు పెట్టి రెండు అంతస్తుల బిల్డింగ్ కట్టారని, దాని వల్ల దేవస్థానం కు నెలకు అద్దెలు వస్తున్నా యనీ, మున్నేటి వద్దున ఉన్న కళ్యాణ మండపం వద్ద లక్షలు ఖర్చు చేసి ఏ.సి. రూములు ఏర్పాటు చేశారన్నారు, దేవాలయం కీ ఎక్కువ గా మధ్య తరగతి కుటుంబాలు వారు వస్తుంటారనీ, ఈ గదులల్లో వారు అద్దెకు వుండే పరిస్థితి ఉండదన్నారు.,అమ్మ వారి నిధులు ఇలా వృధా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం అమ్మ వారి కళ్యాణం కు 30 లక్షలు ఖర్చు తో తాత్కాలిక కళ్యాణ మండపం ఏర్పాటు చేస్తున్నారన్నారు. కానీ అధికారులు ఎంత వరకు అమ్మ వారి నిధుల తో కళ్యాణ మండపం స్థిరంగాఏర్పాటు చేయలేకపోతున్నారని అన్నారు. దేవస్థానం అభివృద్ధి కీ ప్రభుత్వం నుండి నిధులు రావటానికి ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు చేయాల్లో దేవస్థానం అధికారులు ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రభుత్వానికి తెలపాలని తెలిపారు.మైత్రి రోడ్డుకి ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య కోటి రూపాయలు నిధులు మంజూరు చేయి%శీ%చారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులు తో సిమెంట్ రోడ్డు ఎంతవరకు వస్తే అంత వరకు ఏర్పాటు చేస్తారని,ఇప్పటి కయినా దేవస్థానం ఇంజనీర్ విభాగం అధికారులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి, పోలీస్ అధికారులు తో మాట్లడి ట్రాపిక్ సమస్యలు లేకుండా చేయాలన్నారు. మైత్రి రోడ్డుకు ట్రాపిక్ మళ్ళీ స్తే ట్రాపిక్ సమస్య కొంత అయినా తగ్గ తుందని, అలాగే మైత్రి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలన్నారు. అలాగే భక్తులు ఇబ్బందులు పడకుండా తగ్గ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# గుడివాడ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుదాం.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● కమిటీ చైర్మన్ రవికుమార్, ఇతర సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ, కూటమి నాయకులు..





**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు లు పేర్కొన్నారు. గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా మార్కెట్ యార్డ్ కార్యదర్శి భాస్కరరావు.. కమిటీ చైర్మన్ గా యార్లగడ్డ రవి, వైస్ చైర్మన్ గా గొరిపర్తి వెంకట నాగ సుబ్బారావు, ఇతర కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. పేదలకు కూటమి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటూ వారి మంచి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కులాల మధ్య చిచ్చు పెడుతూ విభజించు పాలించు అన్న సిద్ధాంతంతో, చేసిన నీచ రాజకీయాలకు కూటమి ప్రభుత్వం స్వస్థి చెప్పి, ప్రజలందరి మంచి కోసమే కష్టపడుతుందన్నారు. గుడివాడ అభివృద్ధి కోసం అందరం కలిసి ముందుకు సాగుదామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రైతాంగ ప్రగతిలో నూతన మార్కెట్ యార్డ్ కమిటీ భాగస్వామ్యం అయ్యేలా రైతులకు ఉపయోగపడే పనులు చేస్తూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతులకు మేలు చేసే కార్యక్రమాలను మార్కెట్ యార్డ్ కమిటీ నిర్వహించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన రోజునే మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం జరగడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా దుర్మార్గ వైకాపా ప్రభుత్వం చేసిన అరాచకాలు నేటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. కమిటీ చైర్మన్ చాట్రగడ్డ రవి మాట్లాడుతూ రైతాంగానికి సేవ చేసే అవకాశాన్ని మా కమిటీకి కల్పించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సబ్సిడీపై విత్తనాలు, మరియు సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే రాము, నూతన కమిటీ సభ్యులు, కూటమినేతలు రైతాంగానికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ, పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**ఆలమూరుని సత్కరించిన బిజేపీ నాయకులు.. :** బుధవారం ప్రముఖ వ్యాపారవేత్త భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆలమూరి మురళీ కృష్ణ గుడివాడ మార్కెట్ యార్డ్ మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ యర్రపోతు అర్జున్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొత్త చలపతిరావు, భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కొత్త కిరణ్ మరియు ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు మురళీకృష్ణని అభినందించారు.

## గోవధకు పాల్పడితే కఠినచర్యలు : ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** డివిజన్ పరిధిలో గోవధకు పాల్పడిన ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ బాల సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. బక్రీద్ పండుగ గురించి బుధవారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జి. బాల సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు, సిఐ నాగ ప్రసాద్ లు మరియు ఇతర పురపాలక సిబ్బంది గుడివాడ పట్టణంలోని వివిధ మస్జీద్‌ల కమిటీలతో మత పెద్దలతో సంయుక్త సమావేశం గుడివాడ పురపాలక సంఘం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు పండుగ రోజు మస్జీద్ ల యందు ప్రభుత్వ పరంగా చేయబోయే ఏర్పాటుల గురించి చర్చించడం జరిగింది. అంతే కాకుండా ప్రభుత్వం వారి ఆదేశాలను అనుసరించి గౌరవ జిల్లా కలెక్టర్, కృష్ణ డీకే బాలాజీ గారి ఆదేశాల మేరకు బక్రీద్ సందర్భంగా ఎటువంటి గోవులను, ఒంటెలను బలి ఇవ్వడం జరగకుండా ఆపాలని, ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై జంతుహింస నివారణ చట్టం -1960 మరియు ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేదము మరియు పశు సంరక్షణ చట్టం -1977 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడునని గుడివాడ పురపాలక సంఘం ఒక ప్రకటనలో పట్టణ పౌరులకు తెలియజేశారు.

# అధికారం కోసం ప్రజలకు వెన్నుపోటు : గుడివాడ వైసిపి నేతలు

- మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు..



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** ఎన్నికల ప్రచారంలో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి, కక్షపూత రాజకీయాలు చేయడం దుర్మార్గమని గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. గుడివాడ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పార్టీ ఇంచార్జ్ కొడాలి నాని నాయకత్వంలో గుడివాడ పట్టణంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం బుధవారం ఉదయం నిర్వహించారు. పోలీసుల అనుమతుల మేరకు పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ తదితర ముఖ్య నాయకులు నడుచుకుంటూ ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది మోసాన్ని వివరిస్తూ ఆర్డీఓ బాలసుబ్రమణ్యంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం విడిదిల్లు ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో వెన్నుపోటు దినం నిరసనల జిల్లా సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అప్పుడు చంద్రబాబు అధికారంకోసం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారనీ, ఇప్పుడు మళ్లీ అధికారం కోసం ఉచిత హామీలు పేరుతో ఏడాది కాలంగా ఏపీ ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారనీ మండిపడ్డారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందనీ, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారనీ, పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో కొడాలి నాని నాయకత్వంలో తామంత ముందుకు సాగుతామని నాయకులు పేర్కొన్నారు. అనారోగ్య కారణాల వల్ల ఆయన తాత్కాలికంగా అందుబాటులో లేకపోయినా అతి త్వరలో ప్రజా జీవితంలో భాగస్వామ్యం అవుతారని నాయకులు చెప్పారు. గుడివాడ వైసిపి ముఖ్య నాయకులు అందరూ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతామని సభ వేదికగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల వైసీపీ అధ్యక్షుడు చిన్ని దుర్గాప్రసాద్, వైసిపి నాయకులు దుద్దు చిన్నా, షేక్ బాజీ, గంటా శ్రీను, కారె జోసఫ్, కృష్ణారెడ్డి, దేశిరెడ్డి, చుండూరి శేఖర్, మామిళ్ళ ఎలిషా, లోయ రాజేష్, యార్లగడ్డ సత్య భూషణ్, మూడేడ్ల ఉమా, కరీముల్లా, రమణ కుమార్, మెండా కిరణ్, మెండా చంద్రపాల్, పుల్లేటికుర్తి కృష్ణ, చింతాడ నాగూర్, కందుల నాగరాజు, కొడాలి శివ, తోట నాగరాజు, మాదాసు వెంకటలక్ష్మి, వెంపల అప్పారావు, గుదే రవి, తోట రాజేష్, రేమల్లి నీలాకాంత్, పోలిసి వాసు, వంగలపూడి కనక బాబు, ఎన్.వి.మోహన్ రెడ్డి, నైనవరపు శేషుబాబు, కలపాల కిరణ్, మాలకొండ రెడ్డి, బలుసు జితేంద్ర, లింగవరపు బాబి, తదితరులు పాల్గొన్నారు.

## మానవతా ధృక్పథంతో సేవలు అభినందనీయం - ఎంఏఓ అనంతలక్ష్మి..



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** బుధవారం శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యుఎస్‌లో ఉంటున్న మారెడ్డి పవన్ కుమార్ రెడ్డి సహకారంతో స్థానిక బైపాస్ రోడ్ లోని మమతా వృద్ధాశ్రమంలో చీరలు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన గుడివాడ మండల వ్యవసాయ శాఖ అధికారిని (ఎంఏఓ) బి. అనంతలక్ష్మి గారు విచ్చేసి చీరల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ యూ ఎస్‌లో ఉద్యోగం చేస్తున్న పవన్ కుమార్ రెడ్డి మానవతా ధృక్పథంతో వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు చీరలు పంపిణి చేయడం చాలా గర్వించదగిన విషయమనీ అభినందించారు. ఇలాగే ప్రతి ఒక్కరు పుట్టినరోజులు పెళ్లిరోజులు సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధలకు మేమున్నాము అనే భరోసాని ఇవ్వటం వల్ల వాళ్ళకి కొంత ఆనందం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ పల్లపోతు వెంకట నాగబాబు, బొగ్గరపు తిరుపతయ్య, యాదవ సంఘం నాయకులు జాజుల మునీంద్ర, జాజుల తాతారావు, కంతేజి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వై.సి.పి. చేస్తుంది వెన్నుపోటు దినం కాదు.. జగన్ గుండెపోటు దినం

● రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది ● బాపులపాడు మండల టీ.డీ.పీ. నాయకులు వెల్లడి



**హనుమాన్ జంక్షన్,జూన్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా ఈరోజు వై.సి.పి. పార్టీ వెన్నుపోటు దినంగా పాటించాలనీ ప్రకటించిన నేపథ్యంలో ఈరోజు ఉదయం బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, నాగార్జున సాగర్ ఎడమ కాలవ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టౌన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్ హనుమాన్ జంక్షన్ లో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వై.సి.పి. వెన్నుపోటు దినం పై తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరస్తులను కులం పేరుతో జగన్ రక్షించాలనుకోవడం దళితులను కించపరచడమే అన్నారు. కేవలం కులరాజకీయం మాత్రమే కాదు %-% ఇది పోలీసు వ్యవస్థను అవమానపరచడం, దళితుల గౌరవాన్ని కించపరచడమే అన్నారు. జగన్ పాలనలో దళితుల పట్ల జరిగిన లెక్కలేనన్ని దాడులలో కొన్ని ఘటనలు: డా. సుధాకర్ అవమానం: మాస్కులు అడిగినందుకు లాఠీతో కొట్టించారు. మానసిక రోగిగా చిత్రీకరించారు. చివరికి అనుమానాస్పదంగా చనిపోయారు. జగన్ ఒక్క మాట మాట్లాడలేదు. ఓం ప్రతాప్ హత్య: కల్తీ మద్యం వ్యతిరేకంగా పోరాడిన ఓ యువ దళితుడిని హత్య చేశారు. జగన్ స్పందించలేదు. డ్రైవర్ హత్య: ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ ని హత్య చేసి మృతదేహాన్ని ఇంటి ముందు వదిలారు. ప్రభుత్వం న్యాయం చేయలేదు. అతన్ని కనీసం పదవి నుంచి కూడా తొలగించలేదు. శిరోముండనం ఘటన: పోలీస్ స్టేషన్‌లో దళిత యువకుడిని అవమానించారు. నిందితులను కాపాడే ప్రయత్నమే జరిగింది. నందిగామ దళితులపై దాడులు: ఇళ్ల స్థలాల కబ్జాలు, మహిళలపై దాడులు, ముఖ్యంగా చదువుకుంటున్న దళిత విద్యార్థిపై మూత్రం పోసిన ఘటనలో %-% జగన్ ఎక్కడా స్పందించలేదు. జగన్ రెడ్డి పాలనలో దళితులు బాధపడినప్పుడు జగన్ ఇంటికొచ్చారా? పరామర్శించారా? ఈరోజు కానిస్టేబుల్‌పై దాడి చేసిన నేరస్థులను పరామర్శించడం ఏం న్యాయం ఉంది..? జగన్ అసలు ధోరణి ఇదే: బాధితుడు దళితుడైతే మౌనం! నిందితుడు దళితుడైతే పరామర్శ! నేరస్థుల కోసం "కులం" ముసుగు! పోలీసులపై దాడి చేసినవారికి జైకొట్టడం! ఇది దళితుల పట్ల ప్రేమ కాదు. ఇది కులాన్ని అడ్డం పెట్టుకుని నేరస్థులకు మద్దతు ఇచ్చే నీచ రాజకీయమే. జగన్ రెడ్డి ప్రజలకు జవాబు చెప్పాల్సిన ప్రశ్నలు... డా. సుధాకర్‌పై ఎప్పుడైనా మాట్లాడారా? ఓం ప్రతాప్ హత్యపై స్పందించారా? డ్రైవర్ హత్యకు న్యాయం చేశారా? నందిగామ దళిత విద్యార్థిపై మూత్రం పోసిన విషయంలో స్పందించారా? ... ఈ విషయంలో దళిత విద్యార్థి కి అండగా ఉండకుండా మూత్రం పోసి అవమానించిన అగ్రవర్ణాల విద్యార్థులకు అండగా ఉన్న "మొండితోక సోదరులను" కనీసం మందలించారా..? కానిస్టేబుల్‌పై దాడి చేసినవాళ్లకు ఎందుకింత ప్రేమ? జగన్ %-% గంజాయి బ్యాచ్ కు మద్దతు..! రౌడీషీటర్ల పరామర్శ జగన్ మానసిక స్థితిని వెల్లడిస్తోంది. నేరాన్ని సమర్థించాలంటే ఏ స్థాయికి పడిపోతారో ప్రజలు చూస్తున్నారు. రౌడీషీటర్లకు 'దళితులు' అని ట్యాగ్ వేసి రక్షణ ఇవ్వాలనుకోవడం, వారిపై జరిపిన పోలీసు చర్యలను కుల కోణంలోకి తిప్పడం %-% ఇది ప్రజల మనస్సులపై తప్పుడు ప్రభావం కలిగించాలనే కుట్ర. ఇది సమాజాన్ని విభజించాలనే కుయుక్తి. టీడీపీ స్టాండ్ స్పష్టంగా ఉంది: నేరానికి కులం లేదు! దళితుల హక్కులు మా బాధ్యత! పోలీసులపై దాడిని ఖండిస్తాం! గంజాయి మాఫియాను అంతమొందిస్తాం! దళితులు తలదించుకునే పరిస్థితులు జగన్ సృష్టించినవి %-% మేము గౌరవం పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నాం! జగన్ %-% గంజాయి మాఫియాకు మేనమామ, దళితులకు ద్రోహి! జగన్ రెడ్డి గంజాయి బ్యాచ్ కు మేనమామగా వ్యవహరిస్తున్నారని, నేరస్థులను పరామర్శిస్తూ దళితుల ముద్ర పెట్టే కుట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఇది వైసిపి రాజకీయ పతనానికి సంకేతం అన్నారు.

## కోడే బోయిన బాబి నీ పరామర్శించిన రిటైర్డ్ రవాణా శాఖ కమిషనర్ జి ఆర్ రవీంద్రనాథ్ దంపతులు



**హనుమాన్ జంక్షన్,జూన్ 4 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి మాజీ ఏఎంసీ డైరెక్టర్ కోడే బోయిన బాబి తల్లి సీతారామానుజమ్మ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను రిటైర్డ్ రవాణా శాఖ కమిషనర్ జి ఆర్ రవీంద్రనాథ్ దంపతులు పరామర్శించారు. సీతారామానుజమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు ది. 06 నుండి ది. 11 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడే వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవములకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాముని ప్రత్యేకంగా ఆహ్వానించు నిమిత్తం మరియు బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఎమ్మెల్యే రాము చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు వేదమంత్రోచ్చరణ ద్వారా ఎమ్మెల్యే రాముకి చిరు సత్కారం గావించి వేద ఆశీర్వచనమును మరియు శ్రీ స్వామివారి ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు లింగం శివరాం ప్రసాద్ (చిట్టిబాబు) మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుని విశిష్టతగా అతిథిగా ఆహ్వానిస్తూ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరింప జేసి శ్రీ స్వామివారి ప్రసాదం అందజేసారు.

## ఉత్సాహంగా సాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు..



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం గుడివాడ మండలం, చౌటపల్లి గ్రేడ్ 3 శాఖ గ్రంథాలయం నందు పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది అని గ్రంథాలయ నిర్వాహకులు జీ రత్న చంద్ర తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఆసక్తితో పాల్గోన్నట్లు పేర్కొన్నారు. అలాగే గుడివాడ పట్టణ పరిధిలోని శాఖా గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు సమ్మర్ క్యాంప్ లో భాగంగా పిల్లలతో చెస్, క్యారమ్స్ ఆడించడం, డాన్స్ ప్రోగ్రాం చేయించడం, పాటలు పాడించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.శాంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "సుపరిపాలన మొదలై ఏడాది" వేడుకల ముగ్గుల పోటీలు..

- ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి మండలి విజయలక్ష్మి..





**అవనిగడ్డ,జూన్ 4 (వార్తాప్రభ) :** "సుపరిపాలన మొదలై ఏడాది" వేడుకలు అవనిగడ్డలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు బుధవారం అవనిగడ్డలోని గాంధీక్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. ఎమ్మెల్యే సతీమణి మండలి విజయలక్ష్మి రిబ్బన్ కట్ చేసి, తొలి ముగ్గు వేసి ముగ్గుల పోటీలు ప్రారంభించారు. మహిళలు, యువతులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి కూటమి విజయాన్ని, సంబరాలను ప్రతిబింబించేలా అద్భుతమైన రంగవల్లికలు తీర్చిదిద్దారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్ పోటీలను పర్యవేక్షించారు.

## కులాల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్‌రెడ్డి పరామర్శ..

-కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** వైసిపి పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రౌడీ షీటర్ ను గంజాయి బ్యాచ్ ని తెనాలి వెళ్లి పరామర్శించడాన్ని కళింగ కార్పొరే షన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా ఖండించారు. బుధవారం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న యువతకు ప్రజలకు ఏ విధమైన మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నిం చారు. 2019 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చనిపోయిన డాక్టర్ సుధాకర్, సుబ్రహ్మణ్యం, మరియమ్మ ఇలా అనేకమంది దళిత బిడ్డలు చనిపోయారని అట్లాగే అనేకమంది వేధింపబడ్డారని వాళ్ళకి ఏ విధమైన కేసులు గాని నేరచరిత్ర గాని వాళ్లకు లేదు వాళ్ళని సాక్షి టీవీలో కూర్చుని డిబేట్ చేసే కుల సంఘ నాయకులు గాని రాజకీయ విశ్లేషకులు గాని సామాజిక వెత్తల గాని పరామర్శించారు ఎప్పుడైనా కనీసం పత్రికా రూపంగా అయినా ఖండిం చారు అని తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజున కావాల ని జగన్మోహన్ రెడ్డి కులాల మధ్య చిచ్చు పెట్టడం కోసమే నేర చరిత్ర కలిగిన వ్యక్తులను కూడా పరామర్శించడానికి వచ్చారని దీని ఫలితం తప్పనిసరిగా జగన్మోహన్ రెడ్డి అనుభవిస్తారని నాగరాజు హెచ్చరించారు.

## 34వ రోజు ఉచిత మజ్జిగ పంపిణి..



**గుడివాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** బుధవారం మధ్యాహ్నం ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో విజయ్ జువెలరీస్ అండ్ ఫైనాన్స్ ప్రొప్రైటర్ గోకవరపు తారకరామ విజయ్ కుమార్ షాపు దగ్గర 34 రోజు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టబడినది. ఈ కార్యక్రమమునకు విజయ్ జువెలరీస్ అండ్ ఫైనాన్స్ అధినేత తారకరామ విజయ్ కుమార్ దాతగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయబడినది. ఈ కార్యక్రమమునకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, వి.వి. చంద్రశేఖర్ రెడ్డి, బి. రవీంద్ర బాబు, పి. బాబు రావు, ఎం రమేష్ బాబు, ఎం.సి.హెచ్. నారాయణ రెడ్డి, చిన్నం గంగాధర్ రావు లు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో వైసిపి వెన్నుపోటు దినం..




**అవనిగడ్డ,జూన్ 4 (వార్తాప్రభ) :** పార్టీ పిలుపు మేరకు అవనిగడ్డలో పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుడి తాహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సింహాద్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం తహసీల్దారు నాగమల్లేశ్వరరావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోపలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రేపు కవులూరు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జి.కొండూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** విద్యుత్ మరమ్మత్తుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కవులూరు గ్రామంలో రేపు అనగా 6వ తేదీ శుక్రవారం ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచేస్తున్నట్లు ఏఇఇ షఫీ బుధవారం తెలిపారు. గ్రామంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఏఈ కోరారు.

# చంద్రబాబు పచ్చి మోసకారి- జోగి రమేష్

## మైలవరం లో "వెన్నుపోటు దినం" ర్యాలీ











**మైలవరం,జూన్ 4 (వార్తాప్రభ) :** చంద్రబాబు పచ్చి మోసకారి, వెన్నుపోటుదారుడని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి జోగి రమేష్ అన్నారు.వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి మైలవరం పట్టణంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జోగి రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన వ్యక్తం చేశారు.హనిమిరెడ్డి కాంప్లెక్స్ నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ప్లకార్డు లు చేతపట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ గా బయలుదేరి నూజివీడు రోడ్డులో నుంచి 30వ జాతీయ రహదారి బైపాస్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబునాయుడు మూడు పార్టీలు ముప్పై మంది నాయకులను కలుపుకొని అబద్ధపు హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలు మరిచారని దుయ్యబట్టారు.గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను రెట్టింపు చేస్తానంటూ ఎన్నికల ముందు నమ్మబతికిన చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ప్రజలందరికీ పంగనామాలు పెట్టాడని ఎద్దేవా చేశారు. ము ఖ్యంగా తల్లికి వందనం, విద్యా దీవెన, వసతి దీవెన,రైతు భరోసా అమలు చేయకపోవడంతో పాటు ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీ గా మార్చ డంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగా లు గడచిన ఏడాది కాలంలో కుదేలయ్యాయన్నా రు. గత ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకంతో పాటు రేషన్ పంపిణీని సైతం ఇంటి వద్దకే అందిస్తే చంద్రబాబు 'మాత్రం మద్యాన్ని గడపగడపకు అందిస్తున్నారని మండిపడ్డారు.ఏడాది కాలంలోనే చంద్రబాబు పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు.మరోవైపు మైలవరం నియోజకవం-గంలో ఫ్యాను గుర్తుపై గెలిచి వెన్నుపోటు పొడిచిన వసంత వెంకటకృష్ణ ప్రసాదు కి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.వసంత ను తనపై పోటీ చేసి గెలవాలని జోగి రమేష్ సవాల్ విసిరారు.ఎప్పుడు ఎన్నికలొచ్చినా వసంత వెంకట కృష్ణప్రసాదు ని తరిమి కొట్టడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కెపి (కృష్ణప్రసాద్), పీకే (పోసాని కోటేశ్వరరావు) ఇద్దరూ కలిసి మట్టి, ఇసుక, డస్టు అనే తేడా లేకుండా నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. తన కుమారుడిపై తనపై ఎన్ని కేసులు పెట్టినా తలవంచేది లేదన్నారు. నియోజక వర్గంలో వసంత, రాష్ట్రంలో చంద్రబాబు అక్రమాల ను ఎప్పటికప్పుడు ఎండగడతూనే ఉంటామని హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ అబ్దుల్ దరియాకి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమ్మించి... నట్టేట ముంచి

# కూటమి ప్రభుత్వ వెన్నుపోటు పాలనకు ఏడాది

- పిఠాపురం వైసీపీ ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్
- వెన్నుపోటు దినం కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు






**పిఠాపురం,జూన్ 4 (వార్తాప్రభ) :** నమ్మించి నట్టేట ముంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీత అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వెన్నుపోటు దినం అనే కార్యక్రమాన్ని పిఠాపురంలో బుధవారం నిర్వహించారు. స్థానిక బంగారమ్మ రావి చెట్టు సెంటర్ నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందించారు. సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు... తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని, చంద్రబాబు హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందన్నారు. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారన్నారు. వైసీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు.. సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. రేషన్ వెహికల్స్ తీసేశారని, ప్రజలను రేషన్ డిపోలు చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పిఠాపురం నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# అలయన్స్ క్లబ్స్ 2025 -26 నూతన క్యాబినెట్ ప్రమాణ స్వీకారం

## -106 గవర్నర్ గా పెంకే గోవింద రాజులు

**కాకినాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** అసోసియేషన్ అఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 ఇన్స్టలేషన్ వేడుక 'గీతిక' స్థానిక విద్యుత్ నగర్ చల్లా ఫంక్షన్ హాల్ నందు గవర్నర్ అలై పెంకే గోవిందరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలై డి. బి. జి శాస్త్రి విశిష్ట అతిధి ఇంటర్నేషనల్ 3వ వైస్ ప్రెసిడెంట్ కె. రాజేశ్వరరావు గౌరవ అతిధులు ఇంటర్నేషనల్ డైరెక్టర్ కె.గాంధీ, ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ సభ్యులు కటకం రాజేంద్రప్రసాద్,ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ సభ్యులు అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ సభ్యులు అలై మాటూరి శిరీష, సౌత్ మల్టీపుల్ ట్రెజరర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలై డిబిజి శాస్త్రి నూతన గవర్నర్ ను, కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం చేసి వారి విధి విధానాలను తెలియజేసి వారిచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో జిల్లా 106కు ప్రత్యేక గుర్తింపు ఉందని ఇప్పటివరకు 106లో ఉన్న అన్ని క్లబ్బులు అనేక సేవా కార్యక్రమాలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తూ డిస్టిక్ ని ఉన్నత స్థాయిలో నిలిపారని అలాగే ఈ ఏడాది బాధ్యతలు చేపట్టిన అలై పెంకే గోవిందరాజు వారి కార్యవర్గ సభ్యులు , డిస్టిక్ లో ఉన్న అన్ని క్లబ్బులు మంచి మంచి సేవా కార్యక్ర




మాలు చేసి జిల్లా స్థాయిని ఇంకా ఉన్నత శిఖరాలకు చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, పి డి జి అలై కే.మునిరెడ్డి, పిడిజి అలై వరలక్ష్మి, అలై దిలీప్ కుమార్ సదనాని, డిస్టిక్ ట్రెజరర్ అలై కిరణ్ కుమార్, వీఆర్వో అలై దుర్గా సుభద్ర,స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అలై మద్దా వికాష్,కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాస్, కోశాధికారి అలై కొత్త మెహెర్ శ్రీరాములు, డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ అలై వనుం ఊపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ అలై ముద్దన వెంకటేష్, రీజియన్ సెక్రటరీ అలై. శ్రీదేవి,అలై కె.రజని గౌరి, అలై కె సతీష్,అలై కుమార్,అలై దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్ యోజన పథకంతో బిసి లకు సదవకాశం-ఏడిఇ ఐ.సుధాకర్

- బిసి లకు అదనంగా రూ.20,000లు వరకు సబ్సిడీ



**జి.కొండూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** విద్యుత్ వినియోగదారులకు కరెంటు బిల్లుల నుంచి విముక్తి కలిగిం చేందుకు కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి సూర్య ఘర్-ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందనీ,ఈ పథకం ద్వారా బిసి లకు అదనంగా రూ. 20 వేల వం-కు సబ్సిడీ ఇస్తుందని విద్యుత్ శాఖ మైలవరం సబ్ డివిజన్ (ఏ పి సి పి డి సి ఎల్ )ఏడిఇ ఐ.సుధాకర్ వెల్లడించారు.బుధవారం ఆయన జి.కొండూరు విద్యుత్ సబ్స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఏడిఇ స్థానిక ఏఈ షఫీ తో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకొనే విద్యుత్ వినియోగదారు లకు బ్యాంక్ మొత్తం ఋణంలో రూ. 78,000లు వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం ద్వారా బిసి లకు మరింత లబ్ధి చేకూే ఒలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.బిసి లకు అదనంగా రూ. 20,000 లు సబ్సిడీ అందిస్తుందని, దీంతో మొత్తం 98,000 ల వరకు వారికి సబ్సిడీ వర్తిస్తుందని ఏడిఇ సుధాకర్ స్పష్టం చేశారు.ఈ పథకాన్ని జాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (NPIA) అండ్ రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (SIAలు) అమలు చేస్తున్నాయని తెలిపారు.ఈ పథకం కింద, డిస్కామ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్ ను ప్రోత్సహించడా నికి నెట్ మీటర్ల లభ్యత, సకాలంలో ఇన్‌స్టాలేషన్ లను తనిఖీ చేయడం మరియు ప్రారంభించడం, వెండర్ రిజిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్, సోలారైజింగ్ కోసం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్వర్జెన్స్ వంటి అనేక సులభతరమై న చర్యలను అమలు చేస్తారని పేర్కొన్నారు. ఈ పథకం 2 కిలోవాట్లు సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 శాతం అలాగే 2 నుంచి 3 కిలోవాట్లు సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందనీ,అయితే సబ్సిడీని మాత్రం 3 కిలో వాట్ల సామర్థ్యానికి పరిమితం చేసినట్లు సుధాకర్ తెలిపారు.ప్రస్తుత 1కిలోవాట్ సిస్టమ్ కు రూ. 30,000లు, 2కిలో వాట్ సిస్టమ్‌లకు రూ. 60,000 లు మరియు 3 కిలోవాట్ లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు రూ. 78,000 లు సబ్సిడీ ని కేంద్ర సర్కార్ అందిస్తోందన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్-ముఫ్త్ బిజిలీ యోజన పథకం గురించి గ్రామాల్లో అవగాహన సదస్సుల తో పాటు మైక్ ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పథకం పై సోషల్ మీడియాలో వివిధ మాధ్యమాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకుంటే జీరో విద్యుత్ బిల్లు వస్తుందన్నారు.ఈ పథకం విద్యుత్తు వినియోగదారులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. రూఫ్‌టాప్ సోలార్ ప్యానల్స్ ను కన్స్యూమర్స్ తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు.ఆన్లైన్ దరఖాస్తులను నేషనల్ పోర్టల్లో https://pmsuryaghar.gov.in లో సమర్పించవచ్చు అని తెలిపారు.ఆసక్తిగల విద్యుత్ వినియోగదారులు ఈ పథకాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

**జూన్ నెలాఖరి వరకే ఛాన్స్:** ఇదిలా ఉంటే విద్యుత్ లో అదనపు లోడును క్రమబద్ధీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం గృహ వినియోగదారులకు 50 శాతం రాయితీ ఇస్తుందని ఏడిఇ సుధాకర్ తెలిపారు.ఈ అవకాశం జూన్ నెలాఖరి వరకు మాత్రమే ఉందని వెల్లడించారు.ఒక కిలోవాట్ కు డెవలప్మెంట్ చార్జీలు కలిపి వినియోగదారుడు రూ. 2000 లు చెల్లించాల్సి ఉండగా 50 శాతం సబ్సిడీ పోను రూ. 1000 లు చెల్లిస్తే సరిపోతుందని తెలియజేశారు.

# బైకుపై వెళ్తూ గేదెను ఢీకొట్టిన యువకుడు

## -ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి



**జి.కొండూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** రోడ్డుపై చనిపోయి పడి ఉన్న గేదెను ఒక యువకుడు రాత్రివేళ బైక్ పై వెళుతూ ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, దామరపల్లికి చెందిన వీసా రాజేష్(26) గత కొన్నేళ్లుగా తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ క్యాటరింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.తల్లిదండ్రులను చూసేందుకు రాజేష్ మంగళవారం ఉదయం సొంత గ్రామానికి వెళ్ళాడు.అదేరోజు తిరుగు ప్రయాణమై వస్తుండ గా సుమారు రాత్రి 8 గంటల సమయంలో జి.కొండూరు గ్రామ శివారు 30వ జాతీయ రహదారిపై గేదెను ఢీకొని కిందపడిపోయాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేష్ ను పోలీసులు 108 అంబులెన్స్ లో విజయవాడ ప్రభుత్వాస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజేష్ బుధవారం ఉదయం మృతి చెందాడు.బైకుపై వస్తున్న రాజేష్ మృతి చెందిన గేదె చీకట్లో కనిపించక ఢీకొట్టి ఉంటాడని పోలీసు లు భావిస్తున్నారు.మృతుడు తండ్రి భాస్కరరావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ కుమార్ వెల్లడించారు.

# ఏడాది పాలనలో ఆనందంగా ప్రజలు కూటమి నేతలు వెల్లడి




**కాకినాడ,జూన్ 4 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అరాచక వైసీపీ పాలనకు ముగింపు,కూటమి ప్రభుత్వ పాలనకు నేటితో ఏడాది గడిచిందని కూటమి నేతలు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్రంలో టీడీపీ,జనసేన, భాజపా ఉమ్మడి పార్టీల కూటమి పాలన మొదటి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆ కూటమికి చెందిన నాయకులు కాకినాడ ఎడిబి రోడ్డు కొప్పవరంలోని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి ఏడాది పాలనలో ప్రజలకు అందుతున్న పథకాలు, పాలనా తీరును గురించి వివరించారు.కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి చేసిందన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వివిఎస్ఎన్ వర్మ, బీజేపీ నేతలు యెనిమిరెడ్డి మాలకొండయ్య,పైడా భవన ప్రసాద్,ఎంపీ సానా సతీష్ బాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, టీడీపీ నేత పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,టీడీపీ నాయకులు తోట నవీన్, వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు,బోళ్ల కృష్ణమోహన్,వెన్నపు చక్రధర్ రావు,ఎంపీ సానా కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వెన్నుపోటు దినోత్సవం హాస్యాస్పదం..

- అవనిగడ్డలో సుపరిపాలన కు ఏడాది విజయోత్సవ ర్యాలీ
- అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఎద్దేవా.




**అవనిగడ్డ,జూన్ 4 (వార్తాప్రభ) :** వ్యవస్థలకు వెన్నుపోటు పొడిచి అప్రజాస్వామిక పాలన సాగించిన జగన్మోహనరెడ్డి వెన్నుపోటు దినోత్సవం ప్రకటించటం హాస్యాస్పదమని ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఎద్దేవా చేశారు. కూటమి శ్రేణుల ఆద్వర్యంలో బుధవారం అవనిగడ్డలో నిర్వహించిన సుపరిపాలనకు ఏడాది విజయోత్సవ ర్యాలీలో కూటమి శ్రేణులు కదం తొక్కారు.ఈ సందర్భంగా మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలుగా వాక్ స్వాతంత్ర్యం కోల్పోయే విధంగా ప్రజల ను భయపెట్టి పాలించిన ఫలితమే ప్రజలు జగన్ పాలనకు చరమగీతం పాడి, ఈరోజున స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి తెచ్చుకున్నారన్నారు. వెన్నుపోటు దినోత్సవం పేరిట వైసీపీ జరిపే కార్యక్రమాలపై తమ కూటమి ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఏ కార్యక్రమం చేపట్టినా గృహ నిర్బంధాలు, పోలీసులతో మార్చ్ ఫాస్టులు చేయించి భయానక వాతావరణం కల్పించిన విషయం ప్రజలు మరిచిపోలేదన్నారు. జగన్ పుణ్యమా అని దోచుకోవటం, దాచుకోవడం సిద్ధాంతంగా గత ఐదేళ్ల వైసీపీ పరిపాలన సాగిందని, ఆ భావజాలం నుంచి యంత్రాంగాన్ని బయటకు తేవటం కష్టంగా ఉందన్నారు. పాతరేసిన భూతం తిరిగి లేచే ప్రయత్నం చేస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు సూచించారు. అరాచక వాదులకు జగన్మోహనరెడ్డి అండగా నిలుస్తారనడానికి ఆయన తెనాలి పర్యటన నిదర్శనమన్నారు. గంజాయి బ్యాచ్ వారికి నిస్సిగ్గుగా మద్దతు పలకటం ఆయనకే చెల్లిందని విమర్శించారు .జగన్మోహన్ రెడ్డిలో ఎటువంటి పశ్చాతాపం, పరివర్తన లేదని ప్రజలు గమనించాలన్నారు. శాసనసభకు హాజరై ప్రజా సమస్యలపై గొంతు విప్పకుండా జీతభత్యాలు, హోదా అనుభవించడం ఎంతవరకు సబబు అని బుద్ధప్రసాద్ ప్రశ్నించారు. ఇలాంటి వైఖరి తమను ఎన్నుకున్న ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? అని ప్రశ్నించారు. శాసనకర్తల్లో నైతికత, సభ్యత, మర్యాద మంటగలిపి శాసన వ్యవస్థకే వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్మోహనరెడ్డిదేనని బుద్ధప్రసాద్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయ కర్త కనపర్తి శ్రీనివాసరావుతో పాటు నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బంటుమిల్లి -కృతివెన్ను మండలాలకు గవర్నమెంట్ ఖాజీగా మొహమ్మద్ ఖాజా.....



**కృత్తివెన్ను,జూన్ 4 (వార్తాప్రభ) :**బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలకు సంబంధించి గవర్నమెంట్ ఖాజీ గా బంటుమిల్లి కి చెందిన మహమ్మద్ ఖాజా ను నియమించడం జరిగింది. బంటుమిల్లి,కృత్తివెన్ను మండలాల ముస్లిం ప్రజలు ముస్లిం బీసీ -ఇ సర్టిఫికెట్, పెళ్లి సర్టిఫికెట్ ఇంకా ముస్లింలకు సంబందించిన సర్టిఫికెట్ల కోసం మచిలీపట్నం గుడివాడ వెళ్ళవలసివచ్చేది.పనులు మానుకొని ప్రొద్దున వెళ్ళితే తిరిగి వచ్చేదప్పుడు సాయంత్రం అయ్యేది ఈ ఇబ్బంది గ్రహించిన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రభుత్వంతో మాట్లాడి బంటుమిల్లి కృతివెన్ను మండలాల గవర్నమెంట్ ఖాజీగా మొహమ్మద్ ఖాజా ని నియామించినందుకు రెండు మండలాల ముస్లిం ప్రజలు ఎం.ఎల్.ఎ కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు, కాశీ ముస్లిం పెద్దలు ఎండీ రవుఫ్, ఎండీ నజీర్, ఎండీ అక్బర్, ఎండీ నూర్,అలీబాషా, ఎండీ. ఎస్ రెహమాన్, షానూరు, ఇంకా ముస్లిం పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గండ్ల పూడ్చివేత పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు,జూన్ 4 (వార్తాప్రభ) :** జి.కొండూరు మండలం కవులూరు శివార్లలో బుడమేరు వాగు, తారకరామా కాలువ వద్ద పడిన గండ్లు పూడ్చివేత పనులను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అన్ని గండ్లు పూడ్చివేత పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనులు శరవేగంగా చేస్తున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు ఉన్నారు.

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, జూన్ 4 (వార్తాప్రభ) :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి ఆర్టీసీ ఫీడర్ రేపు అనగా గురువారం (05.06.25) ఉదయం 07:30 గంటలు నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ మొత్తం, బస్టాండ్ ఏరియా, విద్యానగర్ .మల్లికార్జున స్కూల్ రోడ్డు. మదర్ తెరెసా కాలనీ, ఎండిఓ ఆఫీస్ ఏరియా,బుద్ధవరం రోడ్డు, మెయిన్ రోడ్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు .వ్యాపార వినియోగదారులు,పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188